
## ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్



16లో.. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి


# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

బుధవారం 5, ఫిబ్రవరి 2025 | 16 పేజీలు


# ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం



2 లో..

- పట్ట బద్రుల మొత్తం పోలింగ్ స్టేషన్‌లు 499
- టీచర్స్ పోలింగ్ స్టేషన్‌లు 274
- మొత్తం పట్టభద్రుల ఓటర్లు 3, 41 313
- టీచర్స్ ఓటర్లు మొత్తం 25 921
- జగిత్యాల జిల్లాలో పట్టభద్రుల పోలింగ్ స్టేషన్లు 51 టీచర్స్ పోలింగ్ స్టేషన్లు 20
- గ్రాడ్యుయేట్ ఓటర్లు 34776 పురుషులు 21356, మహిళలు 13,420
- టీచర్స్ ఓటర్లు 1735, పురుషులు 1212, మహిళలు 523
- నామినేషన్లు ఫిబ్రవరి 3 నుండి 10 వరకు
- నామినేషన్ల స్క్రూట్నీ ఫిబ్రవరి 11,
- నామినేషన్ల విత్ డ్రా ఫిబ్రవరి 13
- పోలింగ్ ఫిబ్రవరి 27
- ఓట్ల లెక్కింపు మార్చి 3 నుండి 8 వరకు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** ఎమ్మెల్సీ ఎన్నికలకు అధికారులు సర్వం సిద్ధం చేస్తున్నారు. ప్రభుత్వం ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడగానే అధికారులు పోలింగ్ స్టేషన్లో ఓటర్ లిస్టు తయారీ, ఎన్నికల అధికారుల శిక్షణ తోపాటు ఎన్నికల సంబంధించి సర్వం సిద్ధం చేస్తున్నారు. కాగా కరీంనగర్, మెదక్ ,నిజామాబాద్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ పట్టబద్ర ల, టీచర్స్ ఎన్నికల నోటిఫికేషన్ ప్రభుత్వం నుండి వెలువడగానే అధికారులు అప్రమత్తం అవడంతో పాటు ఎమ్మెల్సీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్నవారు వ్యూహాలను రచిస్తున్నారు. ప్రభుత్వం ఎమ్మెల్సీ పట్టభద్రుల, టీచర్ల ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల పర్వం ఫిబ్రవరి 3 నుండి 10 తేదీ వరకు నిర్వహిస్తుండగా, నామినేషన్ స్క్రూటీని ఫిబ్రవరి 11న నామినేషన్ల విత్ డ్రా ఫిబ్రవరి 13న కాగా ఎన్నికలు ఫిబ్రవరి 27న జరగనున్నాయి. ఎన్నికలు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుంది. హోటల్ లెక్కింపు మార్చి 3 నుండి 8తేదీ వరకు పూర్తి చేయనున్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఎస్ఐ,బ్యాంకు ఉద్యోగి దుర్మరణం





16లో..

**గొల్లపల్లి ప్రభాతవార్త :** గొల్లపల్లి మండలం లోని చిల్వాకోడూరు గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ ఎస్సై తో పాటు బ్యాంకు ఉద్యోగి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మంగళవారం ఉదయం చోటుచేసుకుంది.ప్రత్యక్ష సాక్షుల వివరాల ప్రకారం జగిత్యాల లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై కొక్కుల శ్వేత అర్నకొండ నుండి జగిత్యాల వెళ్తున్నారు, మల్యాల మండలం ముత్యంపేటకు చెందిన మల్యాల నరేష్ ముత్యంపేట నుండి లక్షెట్టి పేటకు వెళుతున్నాడు.గొల్లపల్లి మండలం చిల్వాకొడూర్ శివారులో వెగంగా వస్తున్న కారు బైక్ ఎదురెదురుగా ఢీకొనడంతో ద్విచక్ర వాహనదారుడు నరేష్ ఎగిరి కింద పడి అక్కడికక్కడే మరణించాడు.

# జనారణ్యంలోకి పెద్ద పులులు



2 లో..

**ఆవులు, గేదెలపై తరుచూ దాడులు భయాందోళనలో వేములవాడ నియోజక వర్గ ప్రజలు**

**వేములవాడ, ప్రభాతవార్త :** వన్య ప్రాణులు దట్టమైన అడవులను వదిలి జనావాసాల్లోకి వస్తున్నాయి. ఆకలి వేటలోనో, దారి తప్పో అభయారణ్యాలను వదిలి గ్రామాల్లోకి చొరబడుతున్నాయి. మనుషులు, పశువులు తేడా లేకుండా దాడులకు పాల్పడుతూ దడ పుట్టిస్తున్నాయి. క్రూర మృగాల సంచారం తరుచూ జరుగుతుండటంతో ప్రజలు వణికిపోతున్నారు. అడువులలో గొర్రెలను, మేకలను మేత కోసం తీసుకెళ్లే కాపర్లపై దాడులు చేస్తుండటంతో భయం భయంతో జంకుతున్నారు. అడవులను దాటి మరో అడవికి వెళ్లడానికి గ్రామాలను దాటే సమయంలో పొలాల నుంచి వెళ్తున్న సందర్భాలను రైతులు చూసి ఆందోళన చెందుతున్నారు.వేములవాడ నియోజక వర్గంలో విస్తరించి ఉన్న నూకలమర్రి, ఫాజిల్ నగర్ అటవీ ప్రాంతాలలో చిరుతలు, పెద్ద పులులు, ఎలుగుబంట్లు సంచరిస్తున్నాయి. ఈ దట్టమైన అడవుల్లో అన్ని రకాల జంతువులు ఉన్నట్లు అటవీ అధికారులు చెబుతున్నారు. ఆకలి తీరేందుకు సమీప గ్రామాల పొలి మేరలో తిరుగుతున్నాయి.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం

మొదటి పేజి తరువాయి..

కాగా ఎమ్మెల్సీ పట్టభద్రుల మెదక్ నిజాంబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ ఉమ్మడి జిల్లాలలో 499 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. మొత్తం ఓటర్లు 3 41313 కాగా అందులో పురుషుల ఓటర్లు 2,18,060 ఉండగా మహిళా ఓటర్లు 1,23,250, ఉండగా ట్రాన్స్ జెండర్లు ముగ్గురు ఉన్నారు. అలాగే మెదక్, నిజామబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ ఉమ్మడి జిల్లాలలోఎమ్మెల్సీ టీచర్స్ పోలింగ్ స్టేషన్లో 274 కాగా మొత్తం ఓటర్లు 25921 ఉన్నారు అందులో పురుషులు 16,364 కాగా మహిళా ఓటర్లు 9557 మంది ఉన్నారు. నేపథ్యంలో జగిత్యాల జిల్లాలో ఎన్నికలకు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులుగా జగిత్యాల ,కోరుట్ల, మెట్పల్లి ఆర్డీవోలు వ్యవహరిస్తున్నారు. కాగా జగిత్యాల జిల్లాలో ఎమ్మెల్సీ పట్టబద్ర పోలింగ్ స్టేషన్లో 51 కాగా ఎమ్మెల్సీ టీచర్ పోలింగ్ స్టేషన్లో 20 ఉన్నాయి ఇందులో ఎమ్మెల్సీ పట్టభద్రుల కు సంబంధించి అర్బన్ పోలీస్ స్టేషన్లో 19 కాగా జగిత్యాలలో 11 కోరుట్లలో నాలుగు మెట్పల్లిలో నాలుగు పోలీస్ స్టేషన్లు ఉన్నాయి. అలాగే ఎమ్మెల్సీ టీచర్ సంబంధించి అర్బన్ పోలింగ్ స్టేషన్లో మొత్తం మూడు కాగా జగిత్యాల ఒకటి కోరుట్ల ఒక్కటి మెట్పల్లి ఒకటి ఉన్నాయి. జగిత్యాల జిల్లాలో ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఓటర్లు మొత్తం 34776 కాగా, అందులో పురుషులు ఓటర్లు 21356, కాగా మహిళా ఓటర్లు 13,420 మంది ఉన్నారు. అలాగే ఎమ్మెల్సీ టీచర్స్ ఓటర్లు జగిత్యాల జిల్లాలో మొత్తం 1, 735 కాగా అందులో పురుషుల ఓటర్లు 1212 కాగా అలాగే మహిళా ఓటర్లు 523 మంది ఉన్నారు. వినేపద్యంలో జిల్లాలో ఎన్నికల సిబ్బంది ఒక పోలింగ్ స్టేషన్కు ఐదుగురు చొప్పున సుమారు 300 మంది ఎన్నికల సిబ్బంది విధులకు హాజరుకానున్నారు వీరికి ఎన్నికల నిర్వహణపై శిక్షణ ఇస్తున్నారు.

# జనారణ్యంలోకి పెద్ద పులులు

ఒక్కోసారి వేటాడుతూ పంట పొలాల్లో నుంచి వెళ్లిన దాఖాలాలు ఉన్నాయి. పులుల సంచారం సంబంధించిన పాద ముద్రలు కనిపించడంతో అటవీ అధికారులకు సమాచారం చేరవేస్తున్నారు. ఇటీవల జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం కొండాపూర్ గ్రామంలో ఓ రైతు గేదెను తిన్న సంఘటనను రైతులు అధికారులకు తెలిపారు. దీంతో అటవీ అధికారులు పులి సంచరిస్తున్న ప్రాంతంలో సిసి కెమరాలను అమర్చగా పెద్దపులి వచ్చినట్టుగా కెమరాల్లో కనిపించింది. అదే పెద్ద పులి ఆ ప్రాంతం నుంచి వేములవాడ నియోజక వర్గంలోని నూకలమర్రి, ఫాజుల్ నగర్ సమీప గ్రామాల్లో పెద్దపల్లి కనిపించినట్లుగా ఆ ప్రాంత ప్రజలు చూసి అధికారులకు సమాచారం ఇచ్చారు. అక్కడి నుంచి బోయినపల్లి మండలంలోని మల్కాపూర్ గ్రామ శివారులో పెద్దపులి సంచరించింది. ఇలా ఆకలి వేటలో పెద్ద పులి అడవులను దాటుకుంటూ గ్రామాల్లోకి వస్తున్నాయి. పెద్ద పులి అరుపుల, పాదముద్రల ఆధారంగా అధికారులు వాటి కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. వేటాడే క్రమంలో రైతులు అమర్చిన కరెంట్ తీగలకు జంతువులు మృత్యువాత పడ్డ ఘటనలు ఉన్నాయి. అటవీ శివారులో పశువుల మందలు ఉంచడంతో వాటిని వేటాడేందుకు పులులు వస్తున్నట్లు అధికారులు అంటున్నారు. పులుల సంచారం జరుగుతున్నట్లు పేపర్లు, టీవిలు, సోషల్ మీడియా ద్వారా వింటున్న ప్రజలు భయబ్రాంతులకు గురవుతున్నారు. పంట పొలాల్లోకి వెళ్లేందుకు రైతులు జంకుతున్నారు. పెద్ద పులులు చాలా అరుదుగా అడవులను వదిలి జనాల్లోకి వచ్చే అవకాశం ఉంటుంది. అయితే జత కోసమో, ఆకలి కోసమో వేటాడే క్రమంలో గ్రామాల్లోకి వస్తుంటాయని అటవీ అధికారులు అంటున్నారు.

**అడవీ ప్రాంతాల్లో సిసి కెమరాలు...**

పులులు సంచరిస్తున్న అటవీ ప్రాంతాల్లో అధికారులు వాటి కదలికలను తెలుసుకునేందుకు సిసి కెమరాలు ఏర్పాటు చేశారు. పులుల ద్వారా ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటూ పులుల రక్షణపై కూడా ఆలోచనలు చేస్తున్నారు. రైతులతో సమావేశాలు ఏర్పాటు చేస్తూ పులులను చంపేందుకు విద్యుత్ తీగలు అమర్చకూడదని చెబుతున్నారు. పొల్లాలో ్లకి వెళ్లేటప్పుడు ఒంటరిగా వెళ్లకుండా గుంపుగా వెళ్లాలని రైతులకు సూచిస్తున్నారు. రాత్రి వేళల్లో పంట పొలాల వద్ద కాపలా ఉండకూడదంటూ హెచ్చరిస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పులుల జాడ కనిపిస్తే సమాచారం ఇవ్వాలని, చీకట్లో పొలాల వద్దకు వెళ్లవద్దని ఎఫ్ఆర్ఓ కళీలుద్దీన్ ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.

# కుంబాభిషేకం మహోత్సవాల నిర్వహణపై కలెక్టర్ సమీక్ష

*ప్రభాత వార్తా ప్రతినిధి, భూపాలపల్లి, ఫిబ్రవరి 4:*



కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం కాళేశ్వరంలో ఈ నెల 7వ తేది 9వ తేదీ వరకు నిర్వహించనున్న కుంభాభి షేకం మహోత్సవాలకు విచ్చేయు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో కుంభాభి షేకం మహోత్సవాలు నిర్వహణపై దేవాదాయ, పంచాయతి రాజ్, విద్యుత్, వైద్య, ఇరిగేషన్, పోలీస్, అగ్నిమాపక, ఆర్టీసీ, సమాచార శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం బస్టాండ్ నుండి గోదావరి నది వరకు మరియు బస్టాండ్ వద్ద గల దేవస్థానం ఆర్చి గేటు నుండి శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం ముందుగల ఆర్చ్ గేట్ వరకు మరియు దేవస్థానం బయట ఆవరణ మొత్తం ప్రత్యేక స్వీపర్లను నియమించి ప్రతిరోజు పారి శుద్య కార్యక్రమాలు చేపట్టాకని సూచించారు. కుంభాభిషేకం జరుగు (3) రోజులు ప్రధాన ఘాట్ మరియు విఐపి ఘాట్ వరకు మొత్తం ప్రత్యేక పారిశుద్ధ్య కార్మికులను నియమించి పరిశుభ్రత పనులు చేపట్టాలని ఆదేశించారు. 5వ తేదీ నుండి పారిశుద్ధ్య కార్యక్రమాలు ప్రారంభించాలని తెలిపారు. మహదేవపూర్ నుండి కాళేశ్వరం వరకు రహదారిపై ప్రమాదకరముగా ఉ న్నగుంతలను పూడ్చాలని సూచించారు. 7 నుండి 9 వ తేదీ వరకు 3 రోజులు అత్యవసర వైద్య సేవలు నిమిత్తము అన్ని సదుపాయములతో కూడిన మెడికల్ క్యాంపు పాత దేవస్థానం కార్య నిర్వహణ అధికారి కార్యాలయంలో ముందు ఏర్పాటు చేయాలని తెలిపారు. గోదావరి నది వద్ద మరియు దేవస్థాన ప్రాంగణములో భక్తులకు మంచినీటి వసతికి గాను ఆర్.ఓ. వాటర్ డ్రమ్ముల ద్వారా మంచినీటి సౌకర్యాలు కల్పన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆలయ వెనుక భాగంలో గల మరుగు దొడ్లను వినియోగం లోకి తేవాలని ఆదేశించారు. పోలీస్ శాఖ 3 రోజులు శాంతి భద్రతల నిర్వహణ మరియు పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. 9వ తేదీ ఉదయం 10.42 గంటలకు కుంభాభిషేకం చేయుటకు పీఠాధిపతులు, వేద పండితులు, విఐపిలు గోపురాల పైకి మరియు ప్రధాన దేవాలయముల పైకి వెళ్లాల్సి ఉన్నదని ఆ సమయంలో రద్దీ తో భక్తులకు ఇబ్బంది కలుగకుండా ప్రత్యేక బందోబస్తు నిర్వహించాలని సూచించారు. మత్స్య శాఖ ద్వారా గోదావరినది వద్ద 10 మంది గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయాలని స్పష్టంచేశారు. ప్రమాదకరమైన స్థలాలను గుర్తించి ప్రమాద హెచ్చరికల ఎర్ర జెండాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. అగ్నిమాపక వాహనము ద్వారా నీటితో ఆలయ 4 గోపురములు శుద్ధీకరణ చేయాలన్నారు.. నీటి పారుదల శాఖ గోదావరి నదిలో డేంజర్ జోన్లను గుర్తించి ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. తాత్కాలిక నీటి షవర్లను వృద్ధుల, చిన్న పిల్లల సౌకర్యార్థమై ఏర్పాటు చేయాలని తెలిపారు. స్త్రీలు బట్టలు మార్చుకొనుటకు తాత్కాలిక గదులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆర్టీసీ ద్వారా కుంబాభిషేకం జరుగు 3 రోజులు వివిధ ప్రాంతముల నుండి కాళేశ్వరమునకు ప్రత్యేక ఆర్.టి.సి.బస్సుల సౌకర్యము ఏర్పాటు చేయాలన్నారు. కుంబాభిషేకం జరుగు 3 రోజులు కాళేశ్వరము గ్రామమునకు మరియు దేవాలయమునకు 24 గంటలు నిరాతంకముగా విద్యుత్ సౌకర్యము కల్పించాలని సూచించారు. ప్రత్యాన్మయ సరఫరాకు ఏర్పాటు చేయాలని తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రవచన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. గోదావరి నదిలో స్నాన ఘట్టాల వద్ద ప్రమాదాలు జరుగకుండా ప్రత్యేక అధికారులను సిబ్బందిని ఏర్పాటు చేసి తగు చర్యలు జాగ్రత్తల చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భక్తులకు ప్రమాదాలు జరుగకుండా ఉండుటకు ఇసుక లారీలను నియంత్రణ చేయాలని సూచించారు. దేవాలయాన్ని వైద్యుద్దీ కరణ లైటింగ్ ఏర్పాటు చేయాలని, పోస్టర్స్ ,కరపత్రములు, ఆహ్వాన పత్రికలు, ఫ్లెక్సీలు ద్వారా ప్రచారం చేయాలని పేర్కొన్నారు. భక్తులకు అన్నదానం మరియు విధులు నిర్వహించే సిబ్బందికి, వాలంటీర్లకు భోజన, వసతి సౌకర్యాలు కల్పించాలని దేవాలయ అధికారులను ఆదేశించారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ పరిసర ప్రాంతములలో టెంట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. అదనపు అర్చక సిబ్బందిని ఏర్పాటు చేయాలని, పీఠాధిపతులను ఆహ్వానించాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఏ ఎస్పి బోనాల కిషన్, డిపిఓ నారాయణ రావు, విద్యుత్ శాఖ ఎస్ ఏ మల్చూర్ నాయక్, వైద్యాధికారి డా మధు సూధన్, డిపిఆర్ఓ శ్రీనివాస్, అగ్నిమాపక అధికారి శ్రీనివాస్, పీఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ ప్రహద్ రాథోడ్, ఎంపిడిఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. అనంతరం హైదరాబాద్ నుండి దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ శ్రీధర్ నిర్బహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఏర్పాట్లు ను అడిగి తెలుసుకుని, ప్రిన్సిపల్ సెక్రెటరీ పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఉచిత అన్నదానం వద్ద భకుల రద్దీ నియంత్రణకు క్యూ పాటించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# రోడ్డు ప్రమాదంలో ఎస్ఐ,బ్యాంకు ఉద్యోగి దుర్మరణం







మొదటి పేజి తరువాయి..

ఎస్ఐ శ్వేత తల డోర్ కు బలంగా తగలడంతో ఘటన స్థలం లో కారులోనే మృతి చెందారు.సీటు బెల్టు పెట్టుకోకపోవడం బెలూన్లు ఓపెన్ అవ్వక పోవడంతో తలకు బలమైన గాయం తగలడంతో అక్కడికక్కడే మృతిచెందింది. నరేష్ లక్షెట్టిపేటలోని ప్రైవేట్ బ్యాంకులో విధులు నిర్వహిస్తున్నారు నరేష్ అన్న ఉపాధి నిమిత్తం విదేశాలకు వెల్లాడ ని తల్లిదండ్రులు నరేష్ కు పెళ్లి సంబంధాలు వెతుకుతున్నారనీ గ్రామస్తులు తెలిపారు బుధవారం ఉదయం నరేష్ అన్న వచ్చాక అంత్యక్రియలు నిర్వహిస్తారని తెలిపారు.రోడ్డు ప్రమాదంలో చేతికి అంది వచ్చిన కొడుకు మరణించడంతో కుటుంబం శోకసంద్రములో మునిగిపోయింది గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.ఎస్సై శ్వేత గొల్లపెల్లి, పెగడపల్లి, వెల్కటూర్, కొరుట్లలలో పని చేశారు. మృతదేహాలను జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు .సంఘటన స్థలాన్ని డీఎస్పీ రఘు చందర్, ఎస్పీ అశోక్ కుమార్ సందర్శించారు.

# నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

## -జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

*మహబూబాబాద్,ఫిబ్రవరి4,ప్రభాతవార్త:*

నట్టల నివారణకు ప్రతి ఒక్కరు కృషిచేస్తూ జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లాలో నట్టల నివారణకు సంబందిత వైద్య, ఆరోగ్యశాఖ, ప్రోగ్రాం ఆఫీసర్, మహిళా శిశు సంక్షేమశాఖ, గ్రామపంచాయతీ, ఐకెపి, జిల్లాలోని అన్ని విద్యా సంస్థల్లో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక ప్రకారం ప్రభుత్వం సూచించిన నిబందనల మేరకు అంగన్వాడి, ఆశ, ఏఎన్ఎం, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్, ప్రిన్సిపల్స్, మండల వైద్య అధికారులు ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి నులిపురుగుల నివారణ మందులను పంపిణి చేయాలన్నారు. అందరికి అవగాహన కల్పించడానికి అంగన్వాడి ఆశ కార్యకర్త ముఖ్యమైన పాత్ర పోషించాలన్నారు. నులి పురుగులు ఎలా వ్యాప్తి చెందుతాయి, పిల్లల ఆరోగ్యంపై వాటి ప్రభావం ఎంత అనేది మాత్రలు వేసే విధానం, మోతాదు, ఏ వయసు వారికి వెయ్యాలి అనే అంశాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాలు అన్ని కవర్ చేయాలని సూచించారు. మాత్రలు వేసుకున్న వారి వివరాలు, వేసుకొని వారి వివరాలు నమోదు చేసుకొని స్పెషల్ డ్రైవ్ ద్వారా మాత్రలు అందించాలన్నారు. ప్రతి విభాగానికి నోడల్ అధికారిని నియమించి పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో పురుషోత్తం, డిఆర్‌డిఓ మధుసూదన్‌రాజు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళిధర్, శ్రీనివాసరావు, డాక్టర్ రాములు, నర్సింహస్వామి, మెప్మా పిడి విజయ, ప్రోగ్రాం అధికారి శ్రీరాములు, సంబందిత ప్రాథమిక వైద్యాధికారులు పాల్గొన్నారు.



# కేంద్ర బడ్జెట్ పేద ప్రజలకు వరం

**-బిజెపి మండల అధ్యక్షుడు రాజిరెడ్డి**
**-దేశ ప్రధాని నరేంద్ర మోడీ , నిర్మల సీతారామన్, బండి సంజయ్ చిత్రపటాలకు పాలాభిషేకం**

మానకొండూర్, ప్రభాతవార్త:
కేంద్ర బడ్జెట్ పేద మధ్యతరగతి ప్రజలకు వరం లాంటిదని మానకొండూరు బిజెపి మండల అధ్యక్షుడు కంది రాజిరెడ్డి అన్నారు. మానకొండూరు మండల కేంద్రంలోని పల్లె మీది బస్టాండ్ వద్ద బిజెపి ఆధ్వర్యంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్, కేంద్ర హోమ్ సహాయక మంత్రి బండి సంజయ్ కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం చేపట్టారు. ఈ సందర్భంగా కంది రాజిరెడ్డి మాట్లాడుతూ.. 202526 ఆర్థిక సంవత్సరానికి 50,65, 345 రూపాయల బడ్జెట్ పట్ల పేద మధ్యతరగతి కుటుంబాలు ఆనందం వ్యక్తం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. బిజెపి ప్రభుత్వం పేద మధ్యతరగతి ప్రజలకు పెద్దపీట వేసిందన్నారు. మేక్ ఇన్ ఇండియా, మేడిన్ ఇండియా లక్ష్యంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం పని చేస్తుందని, గ్రామీణ ప్రజలకు లబ్ధి చేకూరేలా బడ్జెట్ రూపొందించారని కొనియాడారు. ఆదాయ పన్ను రూ.12 లక్షల వరకు పెంచడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పేద మధ్య తరగతి ప్రజలకు లబ్ధి చేకూరేల రూపొందించిన బడ్జెట్ ను కాంగ్రెస్ వర్గాలు విమర్శించడం సిగ్గుచేటని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ మండల అధ్యక్షుడు రాపాక ప్రవీణ్, బిజెపి రాష్ట్ర ఓబీసీ మోర్చా



కార్యవర్గ సభ్యులు అప్పానీ తిరుపతి, జిల్లా కార్యవర్గ సభ్యులు అంబటి తిరుపతిరాజు, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మియాపురం లక్ష్మణాచారి, మండల ఉపాధ్యక్షులు పోచంపల్లి శ్రీనివాస్, మండల కార్యదర్శి నందగిరి బలరాం, ఆరేపల్లి సునంద్ కుమార్ మాచర్ల కోటేశ్వర్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు మడ్డి రాకేష్, నాయకులు వైద వైదిక రావు, దేవసానీ సంపత్, బండి మహేష్, భూమయ్య, నాగరాజు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ పట్ల బిజెపి శ్రేణుల హర్షం

**-ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బిజెపి నాయకులు**

శంకరపట్నం, ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పట్ల శంకరపట్నం మండల బిజెపి నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ, మంగళవారం మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు ఎనుగుల అనిల్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డిలు మాట్లాడుతూ, మద్యతరగతి మరియు గ్రామీణ ప్రజల అభివృద్ధికి బడ్జెట్ ఎంతో ఆమోదయోగ్యమైనదని, ఇట్టి బడ్జెట్ లో వ్యవసారంగానికి విద్యారంగానికి ముఖ్యంగా దేశ రక్షణకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు. శాఖల వారిగా కేటాయించిన బడ్జెట్లో తెలంగాణకు రావలసిన వాటా వస్తుందని, వడ్డీ లేని రుణ పథకం, ఎమ్.ఎస్.ఎమ్.ఈ, ఉపాధి హామీ పథకం, గ్రామీణ సడక్ యోజన, ఆసరా పెన్షన్లు, పట్టణ ప్రాంతాలలో ఆవాస్ ఇండ్ల నిర్మాణం వంటి పథకాలతో పాటు రైల్వే బడ్జెట్ లో తెలంగాణకు సముచిత స్థానం కల్పించారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు జంగ జైపాల్, మండల ప్రధాన కార్యదర్శి దాసారపు నరేందర్, కొయ్యడ అశోక్ యాదవ్, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు వడాల వెంకటలక్ష్మి, నాయకులు పెసరి వీరార్జున్, పల్లె శివరెడ్డి,కొయ్యడ కుమార్ యాదవ్, నిమ్మశెట్టి సంపత్, రాసమల్ల శ్రీనివాస్, పోతునూరి రాజు, బోడ తిరుపతి రెడ్డి, చిక్కుల శ్రీకాంత్, కొండల్, రాజిరెడ్డి, గోపి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కుల గణన చారిత్రాత్మక నిర్ణయం.. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి

**కాంగ్రెస్ తోనే సాధ్యంకాంగ్రెస్ నాయకుడు వెలిచాల రాజేందర్ రావు**

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:
కాంగ్రెస్ మాట ఇస్తే మడమ తిప్పదని, ఇచ్చిన మాట ప్రకారం కుల గణన, సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించి, ఆ నివేదికను అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టడం చారిత్రాత్మకమని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు అన్నారు.మంగళవారం సువర్ణ అక్షరాలతో లెక్కించదగ్గ రోజు అని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. మంగళవారం సాయంత్రం మీడియాతో వెలిచాల రాజేందర్ రావ్ మాట్లాడుతూ అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో భాగంగా ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, ఉపాధి, విద్య, రాజకీయ, కుల సర్వే 2024 నివేదికను ఇవాళ శాసనసభలో సీఎం రేవంత్, మండలిలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రవేశ పెట్టడం హర్షనీయమని వివరించారు. 4 ఫిబ్రవరి, 2024 కులగణనకు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. సర్వేలో 3.54 కోట్ల కుటుంబాలు పాల్గొన్నాయని, 75 అంశాల ప్రాతిపదికగా సర్వే జరిగిందని రాష్ట్రవ్యాప్తంగా 1,03,889 ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లతో సర్వే నిర్వహించడం రికార్డు అని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 6 నవంబర్, 2024న ప్రారంభమైన సర్వే 25 డిసెంబర్, 2024 వరకు 50 రోజుల పాటు కొనసాగడం కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు గొప్ప నిదర్శనమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు రాజేందర్ రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సరిగ్గా ఏడాదిలోపు ఈ నిర్ణయం నివేదికగా మారి సభముందుకు వచ్చిందని, ఇది ఓ చరిత్రాత్మక సందర్భం అని అన్నారు. కులగణన సమగ్ర సర్వేలో పాల్గొనని కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్ కులగణన పై మాట్లాడే అర్హత లేదని రాజేందర్ రావ్ మండిపడ్డారు. సమగ్ర సర్వే వల్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుండడంతో వారు జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు. సమగ్ర సర్వే గురించి వారికి ప్రస్తావించే అర్హత కూడా లేదన్నారు. బీఆర్ఎస్ నేతలు ప్రజలను గందరగోళంలోకి నెట్టివేసేందుకు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పరంగా 42 శాతం టికెట్లు అందిస్తామని ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటించడం హర్షనీయమన్నారు. పేదల అభ్యున్నతి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని రాజేందర్ రావు తెలిపారు.

# భద్రాచలం ఆలయంలో రథ సప్తమి వేడుకలు

భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త :
భద్రాచలం శ్రీ సీత రామ చంద్ర స్వామి వారి ఆలయం లో రథ సప్తమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.సూర్య వంశ సంజాతుడైన శ్రీ రామచంద్ర పరబ్రహ్మ స్వామికి ఉదయం ఆలయం లో సుప్రభాత సేవ నిర్వహించి, తిరువారాధన సేవా కాలం చిత్రకూట మండపంలో అలంకారం నిర్వహించారు. అర్చకులచే ఆదిత్య హృదయం శ్రీ రామ స్తుతి పారాయణం నిర్వహించబడి అనంతరం సూర్యప్రభ వాహనం పైన రాముడి తిరు వీధి



సేవ నిర్వహించారు. మరల తిరిగి సాయంత్రం దర్బారు సేవ అనంతరం చంద్రప్రభ వాహనం పైన వేదమం త్రాలతో స్వామి వారు సీతా లక్ష్మణ సమేతంగా ఊరేగింపుగా వచ్చి భక్తులకు కనువిందు చేశారు ఈ కార్యక్రమంలో అనేక మంది భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## నేరాలు-దారుణాలు

### వాల్టా చట్టం అతిక్రమించిన వ్యక్తిపై కేసు, జెసిబి సీజ్

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేటకు చెందిన ఆమూద రాజు వాల్టా చట్టం అతిక్రమించినందుకు అతనిపై కేసు నమోదు చేసి, జెసిబిని సీజ్ చేశారు. రాజు శివంగలపల్లి గ్రామంలోని కుమ్మరి గుట్ట సమీపంలో సర్వే నెంబర 17లో వాల్టా చట్టంకు విరుద్ధంగా జెసిబితో అక్రమంగా మట్టిని తీసి చదును చేస్తుండగా తహశీల్దార ఫిర్యాదు మేరకు రాజుపై కేసు నమోదు చేసి, జెసిబిని సీజ్ చేసినట్లు కొనరావుపేట పోలీసులు తెలిపారు.

### నకిలీ గల్ఫ్ ఏజెంట్ అరెస్ట్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



నకిలీ గల్ఫ్ ఏజెంట్లను నమ్మి మోసపోవద్దని పట్టణ సీఐ కృష్ణ తెలిపారు. మంగళవారం నకిలీ గల్ఫ్ ఏజెంట్ పోడపత్రం ధర్మపురి అరెస్టు చేసినట్లు టౌన్ సిఐ తెలిపారు.ఈ సందర్భంగా సిరిసిల్ల టౌన్ సి ఐ కృష్ణ వివరాలు వెల్లడించారు . చిన్న బోనాలకు చెందిన పడిగే శంకర్, పడిగే రమేష్ , కాలువ నవీన్ లు నకిలీ గల్ఫ్ ఏజెంట్ అయిన పొడపత్రం ధర్మపురి మాటలు నమ్మి మోసపోయారు. ఒక్కొక్కరు 95000/రూపాయల చొప్పున అతనికి ఇచ్చి కంపెనీ వీసా అని వారిని నమ్మించి మాల్దీవ్స్ దేశానికి పంపించగా అక్కడ వారికి చెప్పిన పని కాకుండా ఇతర సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ పనులు చేయిస్తూ సరైన తిండి అకామిడేషన్ ఇవ్వక ఇబ్బంది పడి అనారోగ్యానికి గురైనారు. మోసపోయినట్లు వారి కుటుంబ సభ్యులకు తెలపగా పడిగే రజిత చిన్నబోనాల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుడైన పొడపత్రం ధర్మపురిని అరెస్టు చేసి రిమాండ్ కి పంపించడం జరిగిందన్నారు. ఎవరు కూడా గుర్తు తెలియని ఏజెంట్లను నమ్మి, మధ్యవర్తులను నమ్మి డబ్బులు వృధా చేసుకోవద్దు సూచించారు. విదేశాలకు వెళ్లాలనుకునేవారు లైసెన్సుడ్ ఏజెంట్లని సంప్రదించాలన్నారు. రిజిస్టర్ కంపెనీలకు మాత్రమే వెళ్లాలి ఆ కంపెనీని వెబ్సైట్లో ఉన్నదా లేదా అది మంచి కంపెనీ కాదా చూసుకోవాలని అన్నారు. వర్క్ వీసాలపై వెళ్లిన వారికి మాత్రమే సెంట్రల్ గవర్నమెంట్ నుంచి ప్రొటెక్షన్ ఉంటుంది అన్నారు. నకిలీ ఏజెంట్ ద్వారా వెళ్ళినట్లయితే మన యొక్క పాస్పోర్ట్ లు వారి దగ్గర పెట్టుకొని వారికి ఇష్టం వచ్చినటువంటి పనులు చెప్పుకుంటూ మనని ఇబ్బందులకు గురి చేస్తారు అన్నారు. అక్కడికి వెళ్లేముంది అన్ని విషయాలు క్షుణ్ణంగా తెలుసుకోవాలి. ఇంకా ఎవరైనా గల్ఫ్ బాధితులు ఉన్నట్లయితే పోలీస్ స్టేషన్లో సంప్రదించాలన్నారు.

### ఉరి వేసుకుని మహిళా ఆత్మహత్య

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మండలంలోని డబ్బా గ్రామానికి చెందిన నూనవత్ సునీత 38 అనే మహిళ ఉరి వేసుకుని మృతి చెందినట్లు ఎస్సై అనిల్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం సునీత తన భర్తతో విడాకులు తీసుకొని గత 8 సంవత్సరాల నుంచి గ్రామంలోని తన అన్నదమ్ముల స్థలంలో రేకుల షెడ్డు వేసుకొని తన కూతురు అంజలి 10 సంవత్సరాలు తో కలిసి ఉంటుంది. అయితే ఆమెకు గత కొద్ది కాలంగా తీవ్ర కడుపునొప్పితో బాధపడుతూ హాస్పిటల్ కి వెళ్లి చికిత్స చేయించుకోవడానికి ఆమె వద్ద డబ్బులు లేక మానసికంగా కృంగిపోయి, మంగళవారం తన కూతురు అంజలి స్కూల్ కి వెళ్ళిన తర్వాత ఇంట్లో ఒక్కతే ఉన్న సమయంలో రేకుల షెడ్డు రాడుకు చీరతో ఉరివేసుకొని ఉంది. తన కూతురు అంజలి మధ్యాహ్నం 12 గంటల సమయంలో తినడానికని ఇంటికి రాగా తలుపులు ఎంత కొట్టిన తీయకపోయేసరికి అనుమానం వచ్చి మృతురాలి అన్నదమ్ములను పిలువగా వారు వచ్చి తలుపులు పగలగొట్టి చూసేసరికి రాడ్ కి ఉరి పెట్టుకొని ఉంది. మరణించిందని తన చెల్లి మరణం పై ఎవరిపై ఎలాంటి అనుమానం లేదని ఆరోగ్యం బాగాలేక చికిత్స చేయించుకోవడానికి డబ్బులు లేకనే మానస్థాపం చెంది ఉరి పెట్టుకొని ఆత్మహత్య చేసుకుందని అన్న భూక్య కాంతారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# వృద్ధుల సంరక్షణకు ప్రత్యేక చట్టాలు

## సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్

**కోరుట్ల, ప్రభాతవార్త:**

తల్లిదండ్రులు, వృద్ధుల పోషణ సంరక్షణకు ప్రత్యేక చట్టాలున్నాయని తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్య దర్శి హరి ఆశోక్ కుమార్ అన్నారు. మంగళ వారం కోరుట్ల డివిజన్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ కార్యాలయంలో తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన వయోధికుల సంరక్షణ చట్టం పుస్తకాలను అసోసియేషన్ ప్రతినిధులకు, సభ్యులకు హరి ఆశోక్ కుమార్ పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీనియర్ సిటీజెన్లకు వయోవృద్ధుల చట్టం పై ఈ పుస్తకాలు అవగాహన కల్పిస్తా యన్నారు.కోరుట్ల డివిజన్ లో నిరాదరణకు గురవుతున్న వృద్ధులకు సేవలు అందిస్తు,వారి సమస్యలను ఆర్డీవో దృష్టికి తెస్తూ పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివా నందం, కార్యదర్శి రాజ్ మోహన్,కోశాధికారి లక్ష్మి నారాయణ, ఉపాధ్యక్షుడు సైఫోద్దీన్ ,సంయుక్త కార్యదర్శి టి.రాజయ్య, సంఘ ప్రతినిధులను అభినం దించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు



పి.హన్మంత రెడ్డి, కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి జీ.రాజ్ మోహన్, కోశాధికారి నల్ల లక్ష్మీ నారాయణ,ఉపాధ్యక్షుడు ఎం.డి.సైఫోద్దీన్, సంయుక్త కార్యదర్శి టి.రాజయ్య,అల్లూరి బాపు రెడ్డి,చిలుక గంగారాం,తదితరులు పాల్గొన్నారు.

# కులగణన విజయవంతంగా పూర్తిచేసుకున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు

## జిల్లా బీసీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సందర్భంగా బీసీ కులగణన చేపడతామని హామీ ఇచ్చి, ఆ హామీని విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి, బి. సి సెల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అ ధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది దేశ చరిత్రలోనే ఒక చారిత్రా త్మకమైన నిర్ణయం అన్నారు. భారత్ జోడోయాత్ర సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ కులగణన జరుపుతామని హామీ ఇచ్చిన సందర్భంగా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులగణన ను విజయవంతంగా జరిపి కేబినెట్ లో ఆమోదించి, ప్రత్యేక అసెంబ్లీ సమావేశం పెట్టడం హర్షనీయం అన్నారు. బీసీ కులగణన ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని ఓబీసీలు అందరికి రిజర్వేషన్లు పెరిగి సామాజిక, విద్య, ఉద్యోగ, ,ఉపాధి, రాజకీయ లలో అవకాశాలు మెరుగుపడతాయన్నారు. రాష్ట్రంలోని బీసీ లందరికీ ఒక పండుగ వాతావరణమని అన్నారు. బి. సి, కులగణన విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ గారికి,రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పి. సి. సి.అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కిగౌడ్, కేబినెట్ సబ్ కమిటీ చైర్మన్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పరిశ్రమల,అసెంబ్లీ వ్యవహారాల ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్సీ టీ. జీవన్ రెడ్డి, గౌరవ ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, రాష్ట్ర ఓబిసి సెల్ అధ్యక్షులు నూతి శ్రీకాంత్, కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వడి నర్సింగ రావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జువ్వడి కృష్ణారావులకు జగిత్యాల జిల్లా బీసీ సెల్ కాంగ్రెస్ పార్టీ తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

# సంగమేశ్వర ఆలయ చైర్మన్‌గా మాధవరెడ్డి

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:**



కోరుట్ల మండలంలోని సంగెం గ్రామంలోని సంగమేశ్వర ఆలయ చైర్మన్ గా కాటిపెల్లి మాధవరెడ్డి ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన మాధవ రెడ్డి మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసి, దేవాలయాన్ని అభివృద్ధి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సంగెం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ వేడుకల సందర్భంగా అవగాహన ర్యాలీ

**కోరుట్ల, ప్రభాతవార్త:**



ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐఎంఏ, కేఎంఓజీఎస్ ఆధ్వర్యంలో స్థానిక కోరుట్ల నరసింహం నుండి కార్గిల్ చౌరస్తా వరకు అవగాహన ర్యాలీని వైద్యులు నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ క్యాన్సర్ మహమ్మారిని మొదటి దశలోనే గుర్తించి అంతమొందించాలని సూచించారు. ధూమపానం, మద్యపానం, గుట్కాలకు దూరంగా ఉండాలని పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు అనూప్ రావు, స్వీతి అనూప్, జగదీశ్వర్, మనోజ్, అన్వేష్, భోగ శ్రీలత, అనురాధ, జ్యోత్స్న, అనురాధ జగదీశ్వర్, శృతి, గీత ఇంద్రనీల్, దీప్తి, మధు శ్రీ, గీత శ్రీ, రవి కిరణ్, ఇంద్రనీల్, రాజేష్, నరేష్, సంతోష్, అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రథసప్తమి వేడుకలు

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:**



కోరుట్ల పట్టణంలోని అతిపురాతనమైన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయములో రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రథసప్తమి సందర్భంగా స్వామివారు సూర్యప్రభ వాహనముపై పద్మావతి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి పురవీధుల గుండా ఊరేగించారు. పద్మావతి సహిత సూర్యప్రభ వాహనానికి పెద్ద సంఖ్యలో మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు భీర్నంది నరసింహాచారి, ఆలయ ఈవో విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ నరసయ్య, ఆండాల్ గోష్టి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి అక్రమ అరెస్టులు అప్రజాస్వామీకం

**చంద్రుగొండ ప్రభాతవార్త:**

ముందస్తు సమాచారం లేకుండా అర్ధరాత్రి సమయంలో బిఆర్ఎస్ నాయకులను బలవంతంగా అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం ఇది ముమ్మాటికి అప్రజాస్వామీక పాలనే నని బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ఆరోపించారు.. మంగళవారం అసెంబ్లీ సమావేశాలను దృష్టిలో పెట్టుకొని బిఆర్ఎస్ నాయకులు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేపట్టకుండా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చంద్రుగొండ ఎస్సై శివరామకృష్ణ సోమవారం రాత్రి బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం మంగళవారం ఉదయం 10 గంటల సమయంలో వారిని విడిచి పెట్టారు. దీనిపై బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రభుత్వ తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం పోలీసు వారిని అడ్డుపెట్టుకొని అక్రమ అరెస్టులకు పాల్పడుతున్నదని. ప్రశ్నించే గొంతుకలను అణిచివేయాలని చూస్తుందన్నారు.




# దళిత బంధు సాధనే మాలక్ష్యం

**కథలాపూర్ ప్రభాతవార్త:**



కథలాపూరు మండల కేంద్రం లో దళిత బంధు బాధితులు అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు .ఎన్నికల కోడ్ ఏకైక కారణం గా ఆగిన రెండో విడత దళిత బంధు డబ్బులు ప్రభుత్వం జాప్యం చేయకుండా విడుదల చేయాలనీ విన్నవించారు.దళిత బంధు సాధనే మా లక్ష్యం మని అంబేద్కర్ విగ్రహం కీ వినతి పత్రం తో విన్నవించారు.గత ప్రభుత్వం కలెక్టర్ అకౌంట్లో జమచేసిన డబ్బులు వెంటనే విడుదల చేసి న్యాయం చేయాలనీ డిమాండ్ చేసారు.ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసేలా ప్రణాళిక చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల దళిత బంధు సాధన సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# కథలాపూర్ మండలానికి I కోటి 75 లక్షల సిఆర్ఆర్(ఎస్సిపీ) నిధులు మంజూరు

**కథలాపూర్ ప్రభాతవార్త:**

వేములవాడ నియోజకవర్గ పరిధిలోని కథలాపూర్ మండలంలో అభివృద్ధిలో భాగంగా పలు గ్రామాల్లో సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ ల నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు పంచాయతీ రాజ్ మంత్రి సీతక్క చొరవతో ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కృషితో 1 కోటి 75 లక్షల సిఆర్ఆర్ (ఎస్సిపీ) నిధులు మంజూరు కావడం జరిగింది.. సీసీరోడ్లు, సైడ్ డ్రైన్ ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్

**మేడిపల్లి, ప్రభాతవార్త:**

మేడిపల్లి కేంద్రంలోఎమ్మార్పీఎస్ నాయకులు గౌరవ అధ్యక్షుడు దోనపాల శంకర్ ఆధ్వర్యంలో చలో హైదరాబాదు వేల గొంతుల లక్ష డప్పుల వాల్ పోస్టర్స్ మరియు కరపత్రాలను మాజీ ఎంపీపీ మకిలి ఇజ్రాయిల్..మరియు తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు బంగారు దీపక్ లు ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 7న ఎస్సీ వర్గీకరణ అమలుకై లక్ష డప్పులు వేల గొంతులు మాదిగల భారీ సాంస్కృతిక ప్రదర్శనకు తెలంగాణ రాష్ట్రంలో ఉండబడిన ప్రతి జిల్లా ప్రతి మండలం ప్రతి గ్రామం నుండి ఊరికో ఒక బస్సు కుటుంబానికి డప్పు అనే నినాదంతో ప్రతి ఒక్కరూ లక్షలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు. సుప్రీంకోర్టు రాజ్యాంగ విస్తృత ధర్మాసనం ఎస్సీ వర్గీకరణ చేసుకునే సంపూర్ణ అధికారం రాష్ట్రాలకే ఉందంటూ ఇచ్చిన తీర్పు తో మాదిగ జాతి కుటుంబాలకు ఒక వెలుగునిచ్చిందనుకున్నాం, మన దండోరా ఉద్యమం 30 సంవత్సరాల పోరాటంలో భాగంగా ఎస్సీ వర్గీకరణ అంతిమ దిశకు చేరుకోవడం వలన దానిని బలపరుచుకునే విధంగా ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్ భారీగా లక్షలాది మందితోతరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాచారం మాజీ సర్పంచ్ చిట్యాల సురేష్. మేడిపల్లి మాజీ ఉపసర్పంచ్ గోస్కె మధు,, మోతే రాజన్న, రేవెల్లి గంగాధర్, అంతడుపుల విజయ్ కుమార్,మారంపల్లి హరిదాస్, బొల్లే గంగారం, చిట్యాల శంకర్, ఈదుల ప్రణయ్, పాలెపు రమేష్,దోమల అనిల్, రాకేష్,బాపురపు అజయ్ , మకిలి నారాయణ, ధోనిపాల శాంతయ్య, ధోని పాల రాకేష్ ఆయా గ్రామాల సంఘ సభ్యులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.



# మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం

కొడిమ్యాల, ప్రభాతవార్త:



ఇటీవల ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ దేశ స్థితిగతినే మారుస్తుందని, బడ్జెట్ కేటాయింపులన్నీ వికసిత్ భారత్ లక్ష్యంగానే జరిగాయని, అన్ని వర్గాలకు న్యాయం చేసే విధంగా కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ బడ్జెట్ ను ప్రవేశపెట్టారని బిజెపి మండల అధ్యక్షులు బండ నర్సింహా రెడ్డి అన్నారు. బడ్జెట్ కేటాయింపులపై హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం రోజున బిజెపి కొడిమ్యాల మండల శాఖ ఆధ్వర్యంలో దేశ ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ముఖ్యంగా బడ్జెట్లో రక్షణ, విద్య, వైద్యం, వ్యవసాయం, స్కిల్ డెవలప్మెంట్ లకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని అందుకు తగిన విధంగా నిధులు కేటాయించారని అన్నారు. అదేవిధంగా క్యాన్సర్ తో పాటు 36 రకాల ప్రాణాంతక వ్యాధులకు సంబంధించిన మెడిసిన్ మందులు ఇకపై చౌకగా లభిస్తాయన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డు పరిమితి మూడు లక్షల నుండి 5 లక్షల వరకు పెంచడం, పీఎం ధన్ ధాన్య కృషి యోజన పేరుతో కొత్త పథకాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టడం లాంటివి రైతాంగానికి ఎంతో తోడ్పాటుని స్తాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సంపదను సృష్టించడం కోసం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచడానికి ఈ బడ్జెట్ తోడ్పడుతుందని, 50 లక్షల కోట్ల బడ్జెట్ కేటాయింపులు చారిత్రకమైందని, బడ్జెట్ కేటాయింపు అన్ని వర్గాలకు పేద మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉందన్నారు. బడ్జెట్ కేటాయింపులు ప్రతిపక్షాలు, కొన్ని వర్గాలకు భయం కలిగించిందని, అమెరికా డీప్ స్టేట్, చైనా, పాకిస్తాన్ సోనియా, రాహుల్, కమ్యూనిస్టులు, మావోయిస్టులు, అర్బన్ నక్సల్స్, నేరగాళ్ళు, మాఫియాలకు దేశం అంటే ద్వేషం నింపుకున్న ప్రతి ఒక్కరిని ఈ బడ్జెట్ భయపెట్టిందన్నారు. 12లక్షల వరకూ ఇన్కమ్ టాక్స్ లేదని తెలిసి కోట్లాదిమంది ప్రజలు ఆనందంలో ఉన్నారని, ప్రతిపక్షాలు మాత్రం ఈ విషయాన్ని జీర్ణించుకోలేక దుఃఖంలో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో అంజి, భోగ రాకేష్, కొలకాని సాయి బాబా, కంచర్ల అఖిల్, మచ్చ రాజు, మంచాల భూమేష్ , భైరి కార్తీక్, బొక్కెన అరుణ్, చిరంజీవి, రాహుల్, అనిల్ బండి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అడవి పందుల బెడద, పంటల సంరక్షణపై అవగాహన

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం పూడూరు గ్రామ రైతు వేదికలో ప్రతి మంగళవారం నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ముఖ్యంగా పంట పొలాలలో అడవి పందుల బెడద పంటల సంరక్షణ పద్ధతుల గురించి శాస్త్రవేత్తలు వివరించారు. ఇందులో భాగంగా పంట చుట్టూ ముళ్ళ తీగ , పంది కొవ్వు పూసిన కొబ్బరి తాళ్ళు, వివిధ రకాల సౌండ్ పరికరాలు , సోలార్ ఫెన్సింగ్ వంటివి ఏర్పాటు చేసినట్లయితే అడవి పందుల నుండి పంటను రక్షించుకోవచ్చుని సూచించారు. సోలార్ ఫెన్సింగ్, మిరపలో తామర పురుగులకి సంబంధించిన సందేహాలను శాస్త్రవేత్తలతో వెల్మల రాంరెడ్డి అడిగి తెలుసుకున్నారు. ప్రతి మంగళవారం జరిగే రైతు నేస్తం కార్యక్రమంలో రైతులు తమకున్న సందేహాలను నేరుగా శాస్త్రవేత్తలతో అడిగి తెలుసుకోవచ్చని మండల వ్యవసాయ అధికారిని పి.జ్యోతి తెలిపారు. ఈ కాన్ఫరెన్స్ లో వ్యవసాయ విస్తరణ అధికారి రాజేష్ మరియు రైతులు పాల్గొన్నారు.

## జాబితాపూర్ ఎల్లమ్మ బోనాల్లో పాల్గొన్న దావ వసంత సురేష్

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:



జగిత్యాల మండలం రూరల్ జాబితాపూర్ గ్రామంలో ఎల్లమ్మ బోనాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ ఈ కార్యక్రమంలో రూరల్ మండల పార్టీ అధ్యక్షులు ఆనందరావు సీనియర్ నాయకులు గంగారెడ్డి కమలాకర్ రావు మాజీ ఎంపీటీసీ చిత్తారి స్వప్న శ్రీనివాస్ గ్రామ శాఖ అధ్యక్షుడు శేఖర్ జలంధర్ నాయకులు రంజిత్ ప్రశాంత్ మహేష్ శివ గౌడ సంఘ నాయకులు బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## కేజీబీవీ లో బేటి బచావో బేటి పడావో సదస్సు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో మహిళా సాధికార కేంద్ర బృందం వారు నిర్వహిస్తున్న బేటి బచావో బేటి పడావో, కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా అర్బన్ కేజీబీవీ లో విద్యార్థులకు క్రీడ పోటీలు మంగళ వారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కేజీబీవి కవిత టీచర్స్ జిల్లా మహిళా సాధికారత కేంద్ర బృందం గౌతమి, స్వప్న పాల్గొన్నారు

## త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు..?

-అన్ని పార్టీల రాజకీయ నాయకులతో మీటింగ్ ఏర్పాటు చేసిన ఎంపీడీవో

ప్రభాత వార్త బీర్పూర్:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలో మండల పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో మండలంలోని వివిధ పార్టీల రాజకీయ నాయకులకు త్వరలో జరగబోయే స్థానిక సంస్థలు సర్పంచ్ ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల కార్యాచరణ గురించి మీటింగ్ నిర్వహించి విధివిధానాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో లచ్చాలు మాట్లాడుతూ త్వరలో స్థానిక సంస్థల నిర్వాహణకు ఏర్పాట్లు జరుగుతున్నాయని ఎంపీటీసీ జడ్పిటిసి ఎలక్షన్లకు సంబంధించి ఎలక్షన్స్ ప్రక్రియ గురించి సలహాలు తీసుకున్నమని త్వరలో అన్ని గ్రామాలలో ఎలక్షన్ల ప్రక్రియ మొదలు కాబోతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

## ఎస్ఐ శ్వేత మృతదేహాన్ని సందర్శించిన మాజీ మంత్రి రాజేశం గౌడ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల ఏరియా హాస్పిటల్లో ఎస్సై శ్వేత పార్థివ దేహాన్ని మంగళవారం మాజీ సీనియర్ మంత్రివర్యులు. రాజేశం గౌడ్ సందర్శించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అతిచిన్న వయస్సులోనే అంచెలంచెలుగా ఎదిగి ఎస్సై గా విధులు నిర్వహిస్తూ నేడు రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన శ్వేత అకాల మరణం చెందడం అత్యంత బాధాకరం.. ఆర్నకొండ గ్రామానికి చెందిన శ్వేత చిన్న వయస్సు నుండే చదువులో ముందుండి ఉన్నత ఉద్యోగం సాధించింది. ఆమె పవిత్ర ఆత్మకు ఆ భగవంతుడు శాంతి చేకూర్చాలని కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపినా మాజీ సీనియర్ మంత్రివర్యులు. గోడిశెల రాజేశం గౌడ్





## జాతీయ స్థాయిలో కులగణన జరగాలి

- టీ బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు హరి అశోక్ కుమార్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జనాభా పరంగా అభివృద్ధి ఫలాలు అన్ని వర్గాలకు దక్కాలనంటే సమగ్ర కులగణన సర్వే జాతీయ స్థాయిలో అవసరమని టీ బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ అన్నారు. మంగళవారం ఆయన జిల్లా కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ భవిష్యత్తులో నిర్వహించే జనాభా గణనలో కులగణన ను కూడా చేర్చాలని కేంద్ర ప్రభుత్వంను కోరారు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన కుల గణన సర్వే నివేదికనే పరిమితం కాకుండా అభివృద్ధి ఫలాలు క్షేత్ర స్థాయిలో అమలు చేసి బలహీన వర్గాలకు న్యాయం చేయాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి బండారు విజయ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగం భాస్కర్, జిల్లా అధ్యక్షుడు కే. లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి ములస్తం శివప్రసాద్, మహిళా జిల్లా అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి, తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎన్నికలలో జగిత్యాల జిల్లా రైతు నామినేషన్

ప్రభాతవార్త బీర్పూర్:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల రైతు నాయకుల ఆధ్వర్యంలో పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేయబోతున్న జగిత్యాల జిల్లా రైతు వేముల కరుణాకర్ రెడ్డి నామినేషన్ సమర్పించారు. బీర్పూర్ మండల పరిసర గ్రామమైన తీగల ధర్మారం ధర్మపురి మండలం వాసి వేముల కరుణాకర్ రెడ్డి అనే రైతు నాయకుడు పట్టబద్రుల స్థానిక నామినేషన్ కరీంనగర్ నిజాంబాద్ అదిలాబాద్ మెదక్ ఎమ్మెల్సీ స్థానానికి మంగళవారం రోజు నా మిషన్ సమర్పించారు. ఈ సందర్భంగా రైతు నాయకులు మాట్లాడుతూ నిత్యం రైతుల యోగక్షేమాల కోసం పోరాడుతున్న నాయకుడు కరుణాకర్ రెడ్డి అని ఒక రైతుగా మాత్రమే కాకుండా చదువుకున్న విద్యావంతుడైన పట్టభద్రుడు ఎంతో గొప్ప ఉన్నత చదువులు చదివిన విద్యావంతులు రైతు కుటుంబాల నుంచి వచ్చిన వరని అటువంటి రైతుల కష్టాలు తెలిసిన రైతుబిడ్డగా గ్రామీణ ప్రాంతాల పట్టబద్రుల సమస్యల మీద సరైన అవగాహన ఉన్న నాయకుడు కరుణాకర్ రెడ్డి అని రైతుబిడ్డల కష్టాలు తీర్చడానికి ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీర్పూర్ మండల రైతు నాయకులు అప్పల జలంధర్, బీర్పూర్ బుచ్చిరెడ్డి మల్లన్న మరియు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## అలీపూర్ మహిళ సాధికారత సదస్సు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా మహిళా సాధికారత బృందం ఆశ డే సందర్భంగా బేటి బచావో బేటి పడావో కార్యక్రమం అల్లిపూర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం లో అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మెడికల్ టర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ గురించి వివరించడం జరిగింది, మిషన్ శక్తి స్కీమ్ గురించి మహిళా సాధికారత గురించి, మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ అందించే సేవలు గురించి, సఖి గురించి , చైల్డ్ హెల్ప్ లైన్ ల గురించి లింగ నిర్ధారణ నిషేధ చట్టం గురించి వారికి తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసరు డా సమిన తబస్సుమ్ , మహిళా సాధికారత కేంద్రం టీమ్ . స్వప్న.. గౌతమి జెండర్ స్పెషలిస్ట్, పాల్గొన్నారు.



# కాంగ్రెస్ హయాంలోనే రైతు ఆత్మహత్యలు

## మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతు ఆత్మహత్యలు పెరుగుతున్నాయని వ్యవసాయశాఖ మాజీమంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో గతనెల 20న ఆత్మహత్య చేసుకున్న రైతు పిట్టల లింగన్న కుటుంబాన్ని బీఆర్ఎస్ పార్టీ రైతు కమిటీ సభ్యులతో కలిసి పరామర్శించి మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతు పిట్ల లింగన్న మృతి కలచివేసిందని అన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వంలోనే వ్యవసాయం రైతులు సస్యశ్యామలంగా ఉన్నారని అన్నారు. నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ సర్కారు మాటలు నమ్మి రైతులు మోసపోవద్దని అన్నారు. రైతు కమిటీ ద్వారా రైతు ఎక్కడ ఆత్మహత్యలు చేసుకున్న అక్కడికి వెళ్లి పరామర్శిస్తామన్నారు. ఏ రాష్ట్రంలోనూ ఎక్కడ ఎన్ని కమిటీలు వచ్చినా ఏ కమిటీ కూడా రైతుబంధు గురించి చెప్పలేదని రైతుబంధు గురించి ఆలోచించిన ఒకే ఒక మహనీయుడు కేసీఆర్ అని అన్నారు. అనంతరం సంక్షేమ శాఖ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతు టిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకే రైతు కమిటీని ఏర్పాటు చేశామని అన్నారు. గత 10 ఏళ్ల టిఆర్ఎస్ పాలన కంటే మెరుగైన పాలన అందిస్తారేమో అనుకుంటే రాష్ట్రాన్ని అంధకారంలోకి తెచ్చారని ఎద్దేవ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూటకు ఒక మాట చెబుతూ రైతులను నమ్మించి మోసం చేశారని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ కూడా పూర్తిస్థాయిలో రుణమాఫీ జరగలేదని విమర్శించారు. ఈ సమావేశంలో జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, మాజీ మంత్రులు పువ్వాడ అజయ్, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి, రసమయి బాలకిషన్, మాజీ జడ్పీ చైర్మన్ దావ వసంత, డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెఫైడ్ చైర్మన్ లోక బాపు రెడ్డి, వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, రెబ్బస్ రాజేందర్, సంఘం సాగర్, సున్నం సత్యం, ఆరేళ్ల రాజా గౌడ్, కంఠం రమేష్, పుప్పాల నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

## అక్రమంగా నిర్మిస్తున్న గోడ నిర్మాణాన్ని ఆపాలని నిరసన

భీమారం, ప్రభాతవార్త:



భీమారం మండలంలోని మన్నెగూడ గ్రామ బి సి కాలనీ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కు అడ్డుగా గోడ నిర్మాణం అట్టి నిర్మాణాన్ని ఆపాలని కోరుతూ కాలనీ వాసులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2008 లో కొమిరెడ్డి రాములు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఈ కాలనీలో ప్రాథమిక పాఠశాల నిర్మించారని, అప్పటినుండి మెయిన్ రోడ్డు నుండి స్కూలుకు వెళ్లడానికి ఈ దారి ఉపయోగిస్తున్నామన్నారు. కానీ ఈరోజు ఒక వ్యక్తి వచ్చి నా సొంత స్థలం అని, ఇక్కడి నుండి రోడ్డు లేదని తెలుపుతూ గోడ నిర్మాణం చేపట్టారన్నారు. ఈ ప్రాంతంలో గోడ లేదని వాసులంతా కలిసి రోడ్డుమీద బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. గత 20 సంవత్సరాల నుండి ఈ రోడ్డు వాడుతున్నామని, కానీ ఈరోజు సదరు వ్యక్తి వచ్చి ఈ స్థలం మాది దీంట్లో రోడ్డు లేదు అని తెలియడంతో చాలా ఆందోళనకు గురవుతున్నామన్నారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా రోడ్డు కబ్జాకు గురికాకుండా చూడాలని కోరుతున్నామన్నారు.

## క్రమశిక్షణతో చదివితే ఉన్నత స్థానం

### -ఇంటర్మీడియట్ విద్యాధికారి నారాయణ

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని ఇంటర్మీడియట్ విద్యాధికారి నారాయణ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన మండల స్థాయి పదవ తరగతి విద్యార్థుల ప్రజ్ఞా పాటవ పోటీలు ఘనంగా జరిగాయి. ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా జగిత్యాల జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి డి నారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన సూచించారు. వేదిక మీద ఉన్నటువంటి ఉపాధ్యాయులంతా ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలలో చదివి ఈ స్థాయికి వచ్చిన వారేనని డబ్బులు వృధా చేసుకుని ప్రైవేట్ కళాశాల వైపు చూడకుండా ప్రభుత్వ కళాశాలలోనే చదువుకోవాలని సూచించారు. ఈ ప్రజ్ఞా పాటవ పోటీలలో ప్రథమ స్థానంలో మోడల్ స్కూల్ ఇబ్రహీంపట్నం నిల్వగా, రెండవ స్థానంలో వేములకుర్తి పాఠశాల విద్యార్థులు విజయం సాధించారు. మండలంలో ఉన్నటువంటి ఎనిమిది పాఠశాలల విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ ఆసం సంజీవ్ సభాధ్యక్షత వహించగా వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు అశోక్, రమేష్, రవి, మహేష్, రంజిత్, అజయ్, మహేష్ కుమార్, మరియు కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి లో టియూడబ్ల్యూజే హెచ్ 143 పోస్టరు ఆవిష్కరణ

మెట్‌పల్లి టౌన్,ప్రభాతవార్త:

ఈ నెల 9 తేదిన నిర్వహించే టియూడబ్ల్యూజే హెచ్ 143 మహాసభ పోస్టర్ ను టియూడబ్ల్యూజే హెచ్ 143 రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగుల రాంగోపాల్, జిల్లా అధ్యక్షుడు శికారి రామకృష్ణ, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు దొమ్మాటి అంజుగౌడ్,కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్ లతోపాటు మెట్ పల్లి మండల యూనియన్ నాయకులతో కలిసి మెట్పల్లి లో మంగళవారం ఆవిష్కరించారు. జర్నలిస్టుల హక్కుల కోసం ఈ నెల 9న వేములవాడలో జరిగే మహాసభకు అత్యధికంగా జర్నలిస్టులు హాజరు కావాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ హాజరుకానున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మెట్ పల్లి యూనియన్ నాయకులు సౌకత్ అలీ,లక్కం మల్లేష్,బిజ్జరపు నవీన్, పుల్ల శ్రీనివాస్,మారుతి,రాజేశ్,పాంపట్టి అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## సర్కిల్ ఇన్స్పెక్టర్‌ను సన్మానించిన వీడీసీ

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అందజేసే ప్రతిష్ఠాత్మకంగా ఇండియన్ పోలీస్ మెడల్ కు మెట్‌పల్లి సీఐ నిరంజన్ రెడ్డిని ఎంపిక చేయడంతో మంగళవారం గోధూర్ గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మెట్‌పల్లి సీఐ నిరంజన్ రెడ్డిని పట్టణంలోని సర్కిల్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. జాతీయ స్థాయిలో అందజేసే ప్రతిష్ఠాత్మక అవార్డు కు మెట్‌పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ హోదాలో నిరంజన్ రెడ్డి ఎంపిక కావడం గర్వంగా ఉందని. అవార్డు ప్రదానోత్సవం లో దేశ రాజధానిలో రాష్ట్రపతి నోట మెట్‌పల్లి పేరు వినబడుతుండడం సంతోషదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో గోదురు గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎడపల్లి వెంకటస్వామి, వైస్ చైర్మన్ తడిసిన ప్రవీణ్, క్యాషియర్ రాధారపు రాజు, రైటర్ వల్ల కొండ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా పేద మధ్య తరగతి సామాన్య ప్రజలకు 12 లక్షల వరకు వార్షిక ఆదాయం వరకు ఆదాయపు పన్ను చెల్లించాల్సిన అవసరం లేదని శుభవార్త చెప్పిన కేంద్ర ప్రభుత్వం మరియు కిసాన్ క్రెడిట్ కార్డ్ పరిమితి 3లక్షల నుండి 5 లక్షలకు పెంపు ఇలా పేద మధ్యతరగతి ప్రజలు సంతోషపడేలా ప్రవేశపెట్టినందుకు మెట్ పల్లి పట్టణ అధ్యక్షుడు బోడ్ల రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం పాత బస్టాండ్ వద్ద నరేంద్ర మోడీ పాలాభిషేకం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ బోడ్ల రమేష్ అసెంబ్లీ కన్వీనర్ చెట్లపెల్లి సుఖేందర్ గౌడ్ బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఏలేటి నరేందర్ రెడ్డి చెట్ల పెళ్లి మీనా వెంకట్ రెడ్డి సుంకేటి విజయ్ మద్దెల లావణ్య రజిని వరలక్ష్మి బోడ్ల నగేష్ ముత్యం రెడ్డి జుంగుల అనిల్ గౌడ్ తోకల సత్యనారాయణ కొల్లేపు శ్రీనివాస్ పన్నాల రాఘవరెడ్డి కన్నూరి సాగర్ బోడ్ల ఆనంద్ జెట్టి రూపేష్ కళాలి రాజిరెడ్డి సుంకే అశోక్ నరేందర్ భాస్కర్ భోగ దత్తు సాయి ప్రసాద్ హనుమాన్లు భూమ రెడ్డి అంబాల జగన్ తదితరులు పాల్గొన్నారు

## ఉమ్మడి మేడిపల్లి మండలానికి 2 కోట్ల 44 లక్షలు సిఆర్ఆర్(ఎస్సిపి) నిధులు మంజూరు

మేడిపల్లి, ప్రభాతవార్త:

వేములవాడ నియోజకవర్గ పరిధిలో అభివృద్ధిలో భాగంగా మేడిపల్లి మండలంలోని పలు గ్రామాల్లో 1 కోటి 29 లక్షలు ,భీమారం మండలంలోని పలు గ్రామాల్లో 1 కోటి 15 లక్షల నూతన సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ ల నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు పంచాయతీ రాజ్ మంత్రి సీతక్క చొరవతో ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కృషితో ఉమ్మడి మేడిపల్లి మండల పరిధిలో 2 కోట్ల 44 లక్షలు సిఆర్ఆర్ (ఎస్సిపి) నిధులు మంజూరు కావడం జరిగింది.. సీసీరోడ్లు, సైడ్ డ్రైన్ ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం పట్ల ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.

## మురళి కృష్ణ ఆలయం లో ఘనంగా రథసప్తమి వేడుకలు

మెట్‌పల్లి టౌన్ ప్రభాత వార్త:



రథసప్తమి పర్వదినాన్ని పునస్కరించుకుని పట్టణం లోని మురళీకృష్ణ దేవాలయంలో మంగళవారం సూర్య దేవుడికి ఘనంగా పూజలు నిర్వహించారు ఇందులో భాగంగా స్వామివారికి పుష్పార్చన మరియు ప్రత్యక్ష పూజలు నిర్వహించారు అనంతరం భక్తులచే వివిధ రకాల పుష్పాలతో స్వామివారికి అర్చనలు చేసారు అనంతరం అల్పహారం అందజేశారు ఇట్టి కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మురళీకృష్ణ దేవాలయ అధ్యక్షుడు మైలారపు లింబాద్రి కటకం శంకర్ జలంధర్ లక్ష్మి నర్సయ్య మరియు భక్తులు పాల్గొన్నారు

# ఆసుపత్రిలో రోగులకు మందులు అందుబాటులో ఉండాలి

**- ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పులు జరిగేలా చర్యలు**

**-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:

ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. ఆస్పత్రిలో రోగులకు మందులు అందుబాటులో ఉండాలి. మంగళవారం పట్టణంలోని సుందరయ్య నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఓపీ రిజిస్టర్, ల్యాబ్, ఫార్మసీ, ఇతర రిజిస్టర్లు పరిశీలించారు. ఫార్మసీ నిర్వహణ పై పలు సూచనలు చేశారు. రోజు ఓపీ, ఈ నెలలో అర్బన్ పీ హెచ్ సీ పరిధిలో ఎన్ని డెలివరీలు కావాల్సి ఉందో ఆరా తీశారు. ప్రతి రోజూ దవాఖానలో 40 నుంచి 50 మంది వరకు వస్తారని, ఈ నెల లో అర్బన్ పీ హెచ్ సీ పరిధిలో 22 కాన్పులు కావాల్సి ఉందని కలెక్టర్ దృష్టికి వైద్యురాలు సాహితి తీసుకెళ్లారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ఆసుపత్రి ఆవరణ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని అన్నారు . ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజలకు



అవగాహన కల్పించాలని, అన్ని కాన్పులు సర్కార్ ఆసుపత్రిల్లోనే అయ్యేలా చూడాలని సూచించారు. రోగులకు కావాల్సిన అన్ని మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు.

# పసికందు మృతదేహంతో తల్లిదండ్రుల ధర్నా

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో పసికందు మృతదేహంతో తల్లిదండ్రులు మంగళవారం అంబేద్కర్ చౌరస్తా లో ధర్నా నిర్వహించారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం అశోక్ నగర్ చెందిన రాజు స్వరూప దంపతులకు గత వారం రోజుల క్రితం ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో మగ శిశువు జన్మించింది అన్నారు. పసికందు పరిస్థితి విషమంగా ఉందని కరీంనగర్ ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు. వైద్యులు పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్యం కోసం హైదరాబాదు వెళ్లాలని వైద్యులు తెలుపగా హైదరాబాద్ తీసుకు వెళ్లడం జరిగింది అన్నారు. చికిత్స పొందుతూ మృతి చెందింది అన్నారు. సిరిసిల్ల వైద్యుల నిర్లక్ష్యం వల్లే మా బాబు మృతి చెందడం జరిగిందని అంబేద్కర్ చౌరస్తాలో బైఠాయించి ఆందోళన నిర్వహించారు. పోలీసులు న్యాయం చేస్తామని తెలుపడంతో తల్లిదండ్రులు ఆందోళన విరమించారు.

## మద్యం షాపులు మూసేయాలని భజరంగ్ దళ్ విజ్ఞప్తి

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట:

ఇల్లంతకుంట మండల కేంద్రంలో మూడు రోజులపాటు మద్యం షాపులు మూసివేయాలని భజరంగ్ దళ్ మండల శాఖ మంగళవారం విజ్ఞప్తి చేసింది .మండల కేంద్రములో శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా నేటి నుండి 7 వ తేదీ మూడు రోజుల వరకు ఇల్లంతకుంటలో చికెన్ , మటన్ షాపులు , ధాబాలు మరియు వైన్స్ షాపుల నిర్వాహకులు బంద్ పాటించి భక్తులకు సహకరించాలన్నారు . నూతనంగా నిర్మించి విగ్రహ ప్రతిష్ట కు సిద్దమైన దేవాలయం లో ప్రత్యేక పూజలు జరుగుతాయని హిందూ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని హరిహర పుత్ర అయ్యప్ప స్వామి కృపకు పాత్రులుకాగలరని భజరంగ్ దళ్ మండల శాఖ కోరనైనది .

## అంధకారంలో గొల్లపల్లి గ్రామం

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట:

ఇల్లంతకుంట మండలంలోని గొల్లపల్లి గ్రామము గత కొద్ది రోజుల నుండి అంధకారంలో ఉంటుందని గ్రామస్తులు మంగళవారం రాత్రి పేర్కొన్నారు . గ్రామంలో వీధి లైట్లు వెలగడం లేదని స్థానిక అధికారులకు విన్నవించుకున్న ఫలితం లేదని గ్రామస్తులు పేర్కొన్నారు .గ్రామ పంచాయతీ కార్యదర్శి దృష్టికి అనేకసార్లు తీసుకువెళ్లిన ఫలితం లేకపోయిందన్నారు . స్థానిక ఎంపీడీవో తో మొరపెట్టుకుందామని ఫోన్ చేసిన లిఫ్ట్ చేయడం లేదన్నారు .ప్రత్యేక అధికారులు ఉన్న ఫలితం లేదన్నారు . రాత్రిళ్ళు పిల్లలు పెద్దలు బయటకు వెళితే చీకట్లో ఏం జరుగుతుందో తెలియడం లేదని ,అధికారులు చొరవ తీసుకుని వెంటనే వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు .

## ఓటర్ పై అభ్యంతరాలు ఉంటే తెలపాలి

చందుర్తి : జనవరి 4 ప్రభాతవార్త:

ఓటర్ జాబితా లో అభ్యంతరాలు ఉంటే తెలపాలని ఇంచార్జ్ ఎంపీడీవో ప్రదీప్ కుమార్ అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామపంచాయతీల్లో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధమవుతున్న నేపథ్యంలో ఇప్పటికే ఓటరు జాబితా ప్రదర్శించామన్నారు. ఓటర్ జాబితా సవరణకు అవకాశం ఉన్నందున రాజకీయ పక్షాలు సహకరించాలన్నారు. సమావేశంలో వివిధ పార్టీల నాయకులు చింతపంటి రామస్వామి, దుమ్మ అంజయ్య, పొంచెట్టి రాఖేష్, తదితరులు పాల్గొన్నారు.



## నేటి నుండి శ్రీ మహంకాళి ఆలయ ప్రతిష్ట మహోత్సవాలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన శ్రీ మహంకాళి దేవాలయ ప్రతిష్ట మహోత్సవాలు బుధవారం నుండి జరగనున్నాయి. మూడు రోజులపాటు జరిగే ప్రతిష్ట మహోత్సవాల మొదటి రోజు గోపూజ, గణపతి పూజ, పుణ్యాహవాచనం, రెండవ రోజు మంటప పూజ, ఆదివాస దేవతా ఉద్వాసన, అవాయితా దేవతా హోమాలు, ప్రధాన దేవత మూల మంత్ర హోమాలు, చండీ హోమము, సామూహిక కుంకుమార్చన జరగనున్నాయి. మూడవరోజు శుక్రవారం శ్రీ గణపతి సహిత ధ్వజయుక్త మహాకాళి దేవి యంత్ర మూర్తి స్థాపనం, శిఖర ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట, మహా పూర్ణాహుతి, మహా కుంభాభిషేకం జరగనున్నాయి. ప్రతిష్ట మహోత్సవ పురస్కరించుకొని ఆలయాన్ని రంగురంగులతో అలంకరిస్తున్నారు. మండల కేంద్రంలోని రెడ్డి సేవా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆలయాన్ని నిర్మించగా, ప్రతిష్ట మహోత్సవానికి సంఘ నాయకులు దగ్గరుండి ఏర్పాట్లు చేస్తున్నారు.

## విద్యార్థులకు వైద్య పరీక్షలు

చందుర్తి జనవరి 4 ప్రభాతవార్త :

చందుర్తి మండలం సనుగుల ప్రాథమిక పాఠశాలలో బాల స్వస్థియ ఆర్.బి.ఎస్.కె ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్కూరి ముఖేష్ నేతృత్వంలో కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా డా.అభినయ, ఫార్మసిస్ట్ సంధ్యారాణి ఏ.ఎన్.ఎం దివ్య ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించారు, విద్యార్థులకు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించి ఆరోగ్య సూచనలు ఇచ్చారు, పిల్లలు పరిశుభ్రత పాటిస్తూ ప్రతి నిత్యం బలవర్ధకమైన పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలని సూచించారు, ఉడికించిన గ్రుడ్లు ఆకుకూరలు పండ్లు రాగిజావ వంటి అన్ని రకాల కూరగాయలు ఆహారంగా తీసుకోవాలని కోరారు, నూనెలు తక్కువ వాడుతూ చక్కెరలు అతిగా ఉన్న చిప్స్ కేక్స్ చాక్లెట్స్ వంటి నిల్వచేసిన ఆహార పదార్థాలను తీసుకోవద్దన్నారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కోరెపు శ్రీనివాస్, మేకల పద్మ, చింతల హరిప్మా,అగోలం మాధవి పాల్గొన్నారు.



# సిరిసిల్ల వార్త

## ఓటరు జాబితాపై పార్టీ ప్రతినిధులతో సమావేశం

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట:



ఇల్లంతకుంట మండల పరిషత్తు కార్యాలయములో స్థానిక ఎంపిడివో శశికళ మంగళవారం అన్ని రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఏమైన అభ్యంతరాలు ఉంటే తెలిజేయాలని అధికారి సూచించారు.ఓటరు జాబితాలో కొన్ని సవరణలు తప్ప ఆమోద యోగ్యమేనని నాయకులు తెలిపారు .ఒక ఇంటిలోని ఓటర్లను ఒకే చోట ఉండేలా చూడాలని సూచించారు . ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయ కులు ఎల్లోజి , అమర్ సిపిఎం జిల్లా నాయకులు గన్నేరం నర్సయ్య తో పాటు సూపరింటెండెంట్ శెట్టి శ్రీనివాస్ తదిరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు బిటిఆర్ ఫౌండేషన్ ఆర్థిక సాయం

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట:



మండలములోని వంతడ్పుల, నర్సక్కపేట గ్రామాలలో ఆకస్మికంగా మరణించిన వారి కుటుంబాలను బిటిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బెంద్రం తిరుపతి రెడ్డి మంగళవారం పరామర్శించారు. నర్సక్కపేట గ్రామంలో మరణించిన తిప్పరవేని శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరా మర్శించి 5 వేల రూపాయలు అందిం చారు . అదే గ్రామంలో బద్దం తిరుపతిరెడ్డి, బద్దం ఎల్లవ్వ వంత డ్పుల గ్రామంలో బోనగిరి సూరమ్మ, నాయిని రాజు చనిపోగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి 50 కేజీల బియ్యం అందించారు . ఈ కార్యక్రమంలో నాయకులు ముత్యం తిరుపతి , పుట్ట నర్సింహారెడ్డి, నీరటి మధు, రేగుల అనిల్, కీర్తి నర్సయ్య, నీరటి దేవయ్య, ఉప్పులేటి ప్రశాంత్, తిప్పరవేణి అంజయ్య, కాట్నపెల్లి రవీందర్ రెడ్డి, ఎలుక స్వామి, నాయిని మహేశ్, సుమన్ లు ఉన్నారు .

## మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిగా భారతి

సిరిసిల్ల టౌన్ ప్రభాత వార్త:



జిల్లా పరిశ్రమల శాఖ ఏడీ భారతికి మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిగా అదనపు బాధ్యతలు అప్పగించారు. మంగళవారం జిల్లా సమీకృత కార్యాలయంలో సంక్షేమ శాఖ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏడిని జిల్లా అధికారులు కలిసి పుష్ప గుచ్చం అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రజాధనాన్ని బిఆర్ఎస్ దుర్వినియోగం చేసింది

### - కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం
### - కాంగ్రెస్ నేత ఒడితల ప్రణవ్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:





గత పాలకవర్గం తెలంగాణ సాధించిన పది సంవత్సరాల కాలంలో పేదలకు, నిరుపేదలకు కేటాయిస్తామన్న డబుల్ బెడ్‌రూం ఇండ్లు నేటికి అందించలేదని, అటు కేంద్రం తెలంగాణ ప్రాంతానికి అభివృది, నిరుపేదలను ఆదుకునేందుకు బడ్జెట్‌లో ఎటువంటి ప్రస్తావన తేకపోవడం అన్యాయమని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ అన్నారు. మంగళవారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలో గల డబుల్ బెడ్‌రూంలను నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ప్రణవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా పూర్తైన డబుల్ బెడ్‌రూంలను గుంటలేని అర్హులైన నిరుపేద లబ్దిదారులకు డబుల్ బెడ్‌రూంతో పాటు ఇందిరిమ్మ ఇళ్లను పంపిణీ చేస్తామని తెలిపారు. వందల కోట్లు ఖర్చుచేసి కట్టిన ఇళ్ల నిరుపయోగంగా మిగిల్చారని, ప్రజాధనాన్ని గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం దుర్వినియోగం చేసిందని ప్రణవ్ బిఆర్ఎస్ నేతలపై మండిపడ్డారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీగా ఉన్న సమయంలో కూడా కౌశిక్‌రెడ్డి పట్టించుకోలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇళ్ల రిపేర్ల గురించి త్వరలోనే గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్‌కు సమస్యను వివరించి నిధులు తేవడానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం, ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని, కరీంనగర్ ఎంపిగా, కేం ద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధికి కేంద్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించడంలో విఫలమయ్యారని అన్నారు. రాష్ట్రం నుండి ఎనిమిది మంది ఎంపిలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ప్రాతినిథ్యం వహిస్తున్న రాష్ట్రానికి రావాల్సిన నిధులు తేలేకపోవడం సరికాదన్నారు. ముజురాబాద్ నియోజకవర్గ పరిధిలోని జమ్మికుంట రైల్వేస్టేషన్ అభివృద్ధికి పదేళ్లుగా సహకరించలేదని, కమలాపూర్ మండల పరిధిలోని ఉప్పల్ రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జికి ఈ బడ్జెట్‌లో కూడా మొండి చేయి చూపించారని, ప్రజల అవసరాలను తీర్చడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ప్రణవ్ అన్నారు. గతంలో ఎంపిగా పనిచేసిన ప్రస్తుత జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన అభివృద్ధి పనులే ఇప్పటికి సాక్షాలుగా ఉన్నాయన్నారు. మరోవైపు గతంలో హుజురాబాద్ నుండి ప్రాతినిథ్యం వహించిన ఈటల కూడా ఉప్పల్ రైల్వే పనులకు సహకరించకపోవడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికే తెలంగాణలోని ఎనిమిది ఎంపిలు, ఇద్దరు కేంద్ర మంత్రులు తెలంగాణలోని నిరుపేదలకు బాసటగా నిలిచే విధంగా నిధులు కేటాయించి, నిరుపేదలకు, తెలంగాణ అభివృద్ధికి సహకరించాలని కాంగ్రెస్ నేత ప్రణవ్ డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోట రాజేంద్రప్రసాద్, స్వామిరెడ్డి, దేవస్థానం చైర్మన్ కొలిపాక శంకర్, కె శ్రీనివాస్, లంకదాసరి లావణ్య, సొల్లు బాబు, కొల్లూరి కిరణ్‌లతో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# శ్రీరక్ష హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా క్యాంపు

### - ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:





వేములవాడ పట్టణ ప్రజలు, పరిసర ప్రాంతాల ప్రజల కోసం ఉచిత ఆరోగ్యాన్ని మన ముందుకు శ్రీరక్ష హాస్పిటల్ యాజమాన్యం తీసుకోచ్చారు. మెడికవర్ హాస్పిటల్ వారిచే శ్రీరక్ష హాస్పిటల్ వారు నిర్వహించిన ఉచిత గుండె వైద్య శిబిరాన్ని పెద్ద సంఖ్యలో సద్వినియోగం చేసుకున్నారు. మంగళవారం వేములవాడ పట్టణంలోని శ్రీరక్ష హాస్పిటల్ వారు ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 2.30 గంటల వరకు ఉచిత గుండె శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నామాల ప్రదీప్ మాట్లాడుతూ... ప్రతిసారి ఇలాంటి అద్భుతమైన కార్యక్రమానికి నిర్వహిస్తున్నాం అని అన్నారు. ఇలాంటి చక్కటి అవకాశం సద్వినియొగం చేసుకున్న పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు, ఇలాంటి కార్యక్రమాన్ని విజయ వంతం చేసిన హాస్పిటల్ సిబ్బందిని ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మనం ఆరోగ్యంగా ఉంటేనే మన చుట్టూ ఉన్నవారు ఆరోగ్యంగా ఉంటారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ సెంటర్ హెడ్ మాట్లాడుతూ... స్థానిక ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతోనే ఈ వైద్య శిబిరం నిర్వహించామని అన్నారు. అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని అందుబాటులోకి తేవడమే కాకుండా 24/7 సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎత్తు, బరువు, బిపి, ఆర్‌బిఎస్, ఇసిజి, 2 డి ఎకో, డాక్టర్ కన్సల్టేషన్ ఉచితంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో దాదాపు 200 నుండి 250 పేషెంట్లు వచ్చి వారి యొక్క ఆరోగ్య సమస్యలను, గుండె సమస్యలను ఉచితంగా పరీక్షలు చేసుకొని గుండె నిపుణుల నుండి ఆరోగ్య సమస్యలు తెలుసుకొని దానికి తగిన మందులను డాక్టర్ నుండి పొందారు. సుదూర ప్రాంతాలకు పోకుండా మన పట్టణంలోనే వేములవాడలో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన శ్రీరక్ష హాస్పిటల్ డాక్టర్‌కి, యాజమాన్యానికి పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# జమ్మికుంట సిహెచ్‌సి ని సందర్శించిన పిఆర్‌సి టీం

### - ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి
### - పిఆర్‌సి టీం

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:



సిహెచ్‌సి జమ్మికుంట పట్టణంలోని సివిల్ హాస్పిటల్ సెంటర్ ను గౌట్ ఆఫ్ ఇండియా నుండి వచ్చిన పిఆర్‌సి టీం (పాపులేషన్ రీసెర్చ్ సెంటర్) మంగళవారం సందర్శించారు. పిఆర్‌సి టీం సభ్యులు సిహెచ్‌సిలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలను తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ప్రజలకు అందుతున్న సేవలను గర్భిణీ స్త్రీలను, బాలింతలను, వారికి అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆపరేషన్ థియేటర్, లేబర్ రూమ్ వార్డులను పరిశీలించారు. ప్రజలకు తప్పనిసరిగా వైద్య సేవలను అందించాలని, బిపి, డయాబెటిక్, క్యాన్సర్ రోగులకు తప్పనిసరిగా వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. వైద్య సిబ్బంది తప్పనిసరిగా ప్రజలకు అందుబాటులో ఉండాలని, వారికి వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఆసుపత్రి రికార్డులను పరిశీలించి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌సి టీం సభ్యులు డాక్టర్ వి. శరవణ కుమార్, డాక్టర్ రాజ్ కుమార్, కరీంనగర్ డిపిఓ ఎన్‌హెచ్‌ఎన్ టి. స్వామి, డిప్యూటీ డిఎంహెచ్‌ఓ డాక్టర్ చందు, హాస్పిటల్ సూపరిండెంట్ పారుపెల్లి శ్రీకాంత్ రెడ్డి, డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరికీ వెలుగులు ప్రసాదించిన నేత్రదాత చెరుకు రాజవీరు

### - పరామర్శించిన పలువురు నాయకులు, అధికారులు

ఓదెల ప్రభాతవార్త:





ఇద్దరి అందుకులకు వెలుగులు ప్రసాదించి నేత్రదానం చేసిన ఓదెల గ్రామ నివాసి చెరుకు. రాజవీరు..(వార్త రిపోర్టర్ శంకరయ్య తండ్రి ఓదెల.) వారి కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపిన సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు ఓదెల మండల కేంద్రానికి చెందిన చెరుకు రాజవీరు అనారోగ్యంతో మృతి చెందగా సూత్రాలు శ్రీనివాస్, చెరుకు రాజు, సదయ్య, సదానందం, సూత్రాల స్వామి, చెరుకు తిరుపతి, నేత్రదానం పై అవగాహన కల్పించడంతో కుటుంబ సభ్యులు స్పందించడంతో సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ మెరుగు భీష్మాచారి ఆధ్వర్యంలో లిజుశి టెక్నీషియన్ ప్రదీప్ సహకారంతో కార్నియాలు సేకరించి హైదరాబాద్ ఐ బ్యాంక్ పంపినారు ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన భార్య లక్ష్మి, కుమారులు కోడండ్లు చెరుకు శంకరయ్య పద్మ, శ్రీనివాస్ కవిత, మహేష్ రాధిక, వీరాస్వామి స్వప్న, పృధ్వీరాజ్ మాధవి మరియు కూతుర్లు అల్లుండ్లు సుజాత శ్రీనివాస్, రాజేశ్వరి సదయ్య, రజితరాజేష్ లకు, మనుమలు మనుమరాండ్లకు సహకరించిన బంధు మిత్రులకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ప్రధాన సలహాదారులు నూక రమేష్, ప్రచార కార్యదర్శి వాసు లు ధన్యవాదాలు తెలిపినారు అనంతరం చెరుకు రాజవీరు కుటుంబ సభ్యులను పరామర్శించి వారి అంత్యక్రియలకు ఎంపీడీవో జి తిరుపతి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి, పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, దళిత సంఘం రాష్ట్ర నాయకులు మాజీ సర్పంచ్ తాళ్లపల్లి లక్ష్మణ్ మాజీ ఎంపిటిసి బోడకుంట చిన్నస్వామి, సింగిల్ విండో వైస్ చైర్మన్ తాళ్లపల్లి సదయ్య, ఆలయ కమిటీ మాజీ డైరెక్టర్ డాక్టర్ కే సతీష్, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కోడం స్వామి బేకరీ మధు, రాచర్ల రాకేష్, తాళ్లపల్లి సునీల్ పాత్రికేయ మిత్రులు మరియు బంధుమిత్రులు తదితర నాయకులు పాల్గొన్నారు.

# సింగరేణి సిఅండ్ఎండిని కలిసిన ఎఐటియుసి నాయకులు

గోదావరిఖని, ప్రభాతవార్త.



కేంద్ర ప్రభుత్వం సింగరేణి సిఅండ్ఎండిగా బలరాం నాయక్‌కు మరో సంవత్సరం పదవీలో కొనసాగేందుకు ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా సింగరేని సిఅండ్ఎండి ఎన్.బలరాం నాయక్‌ను మంగళవారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్, నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి మొక్క అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించేందుకు కాలానుగుణంగా జరిగే స్ట్రక్చర్ సమావేశాలను ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించాలని సిఅండ్ఎండిని వారు కోరారు. దీనిపై గతంలో యాజమాన్యం గుర్తింపు సంఘంగా లేఖ వ్రాయడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి కె.సారయ్య, కందికట్ల వీరభద్రం, వైవి.రావు, ముస్కె సమ్మయ్య తదితరులున్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు 3 నామినేషన్లు
## కలెక్టర్,ఎన్నికల అధికారి పమేలా సత్పతి

**కరీంనగర్,ప్రభాతవార్త:**

మెదక్ నిజామాబాద్ కరీంనగర్ అదిలాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి మంగళవారం మూడు నామినేషన్లు దాఖలు అయ్యాయి. గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాలకు ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. అందులో గ్రాడ్యుయేట్ స్థానానికి ఇద్దరు, టీచర్ స్థానానికి ఒక్కరు నామినేషన్లు వేశారు. అభ్యర్థుల నుంచి ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తన ఛాంబర్లో నామినేషన్లను స్వీకరించారు. గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ స్థానానికి: జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం తీగల ధర్మారం గ్రామానికి చెందిన వేముల కరుణాకర్ రెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి నామినేషన్ దాఖలు చేశారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండలం వెంకటేశ్వర పల్లి గ్రామానికి చెందిన పిడిశెట్టి రాజు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి నామినేషన్ దాఖలు చేశారు. టీచర్స్ ఎమ్మెల్సీ కి: ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ స్థానానికి మంచిర్యాల జిల్లా మంచిర్యాల పట్టణానికి చెందిన ఇన్నారెడ్డి తిరుమల్ రెడ్డి నామినేషన్ వేశారు. మంగళవారం నాటికి మొత్తం 8 మంది గ్రాడ్యుయేట్ స్థానానికి, నలుగురు టీచర్ స్థానానికి నామినేషన్ వేశారు. గ్రాడ్యుయేట్, టీచర్ స్థానాలకు కలిపి మొత్తం 12 మంది అభ్యర్థులు 16 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. కలెక్టర్ పాటు డిఆర్ఓ వెంకటేశ్వర్లు, పవన్ కుమార్ ఆర్డిఓ కే.మహేశ్వర్, తహసిల్దార్లు పాల్గొన్నారు.




## జాతీయస్థాయిలో సత్తాచాటిన పారమిత విద్యార్థులు

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:**

యునిఫైడ్ ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ ఒలింపియాడ్ (యు.ఐ.ఇ.ఓ) లో కొత్తపల్లి మండలం పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి పతకాలను కైవసం చేసుకున్నారు. ఆంగ్ల ఒలింపియాడ్ లో బి.దివ్యాన్ష్ 1వ తరగతి, వి.అక్షయ్, జె.సుదీక్ష, యం.ఆధ్య శ్రీ 2వ తరగతి, కె.రుషిక,పూరవ్ మిట్టల్, వశిష్ట నందన్ 3వ తరగతి, ఇ.ప్రద్యుమ్న 4వ తరగతి, ఎ.లౌక్య, జి.విహాన్ రెడ్డి 5వ తరగతి, ఎ.హాస్య పటేల్ 7వ తరగతి, ఎ.తపస్య, జోయా మెహ్విన్, వి.స్వేత, ఆర్.ఆర్యన్ 8వ తరగతి, వి.వైష్ణవి, ఆన్య రమీన్, జి.అక్షయ 9వ తరగతి, సి.శ్లోక, ఆధ్య చౌదరీ, ఎ.హంసిని 10 వ తరగతి కి చెందిన విద్యార్థులు జాతీయస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పతకాలు, మెరిట్ సర్టిఫికెట్లు సాధించారని పాఠశాల డైరెక్టర్ హన్మంత రావు తెలిపారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన విద్యార్థులను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన,అనూకర్ రావు, రశ్మిత, రాకేష్, వి.యు.యం. ప్రసాద్, వినోద్ రావు, టి.యస్.వి.రమణ, హన్మంత రావు, ప్రధానోపాధ్యాయుడు గోపీకృష్ణ, సమన్వయకర్తలు సరిత, భవానీ, రబీంద్ర పాత్రో ఉపాధ్యాయులు,



## అధికారుల సెలవు దరఖాస్తుకు ప్రత్యేక పోర్టల్

**కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:**

వివిధ ప్రభుత్వ శాఖల్లో అధికారులు, ఉద్యోగుల సెలవు దరఖాస్తు, మంజూరు విధానం ఆన్లైన్ లో నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక సాఫ్ట్ వేర్ రూపొందించింది. టీం ఇండియా సంస్థ సీఈవో చైతన్య ఆధ్వర్యంలో ఈ లీవ్ మేనేజ్మెంట్ పోర్టల్ సాఫ్ట్ వేర్ తయారుచేసి మంగళవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కి అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేపర్ వర్క్ తగ్గించేందుకు, సెలవు మంజూరులో పారదర్శకతకు ఈ పోర్టల్ రూపొందించినట్లు తెలిపారు. అధికారులు సెలవు కోసం ఈ పోర్టల్ లో దరఖాస్తు చేస్తే జిల్లా యంత్రాంగం పరిశీలించి తగిన చర్య తీసుకుంటుందని అన్నారు. కార్యక్రమంలో టీమ్ అప్ సంస్థ కోఫౌండర్ రంజిత్ రెడ్డి, లక్ష్మీప్రసన్న, అనిల్ శర్మ పాల్గొన్నారు.




## కోరా జాన్సన్ ఎఎన్ సి లో క్యాన్సర్ డే వేడుకలు

**కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:**

నగరంలోని కోరా జాన్సన్, ఎ ఎన్.సి. పాఠశాలలో ప్రపంచ కాన్సర్ వేడుకలు మంగళవారం జరిగాయి. విద్యార్థులు క్యాన్సర్ డే ప్రాముఖ్యతని, క్యాన్సర్ రావడానికి గల కారనాలని,క్యాన్సర్ నివారించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను, క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించడంలాంటి వివిధ నృత్యాలు నాటికలను తెలిపే విధంగా ప్రదర్శించి ప్రజల్లో అవగాహన కలిగించే విధంగా ఉపన్యాసాలను,పాటలను ప్రదర్శించారు ఈ సందర్భంగా చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వర ప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరిక్రిష్ట, వంగల సంతోష్ రెడ్డి లు సరస్వతి అమ్మవారి పటానికి పూల మాల వేసి వసంత పంచమి వేడుకలతో పాటు క్యాన్సర్ వేడుకలను ప్రారంభించారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, నాటికలు ఎంతో ఆకట్టుకుందని ఇలాంటి క్యాన్సర్ అనే మహమ్మారిని పారద్రోలడానికి ప్రతి ఒక్కరు తనదైన శైలిలో సమాజంలో అవగాహన కల్పించాలని ఇలాంటి వ్యాదుల వలన ప్రజలు భయభ్రాంతులకు లోనుకాకుండా కోరా జాన్సన్ విద్యార్థులు ఎల్లప్పుడు ఉత్సాహంతో ముందుకు వెళ్ళాలన్నారు.పర్యవరణ పరిరక్షణలో బాగంగా ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించమని ప్రభుతం వీటి పట్ల చర్యలు చేపట్టడం సంతోషకరమని తెలిపారు.చిన్నప్పటీ నుండే పిల్లల్లో ్నమచి ఆహారపు అలవాట్లు అలవారచాలని ఆరోగ్యకరమైన వాతవరణాన్నీ పెంపొదించాలని తల్లితండ్రులని కోరారు. కార్యక్రమలో విద్యార్థిలు,ఉపాధ్యాయులు బోధనేతర స్నిబ్బధి తల్లితండ్రులు పాల్గొన్నారు.



## బధిరుల స్కూల్ విద్యార్థులను అభినందించిన కలెక్టర్

**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:**

కరీంనగర్ మల్కాపూర్ రోడ్డులోని ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాల విద్యార్థులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ ప్రపుల్ దేశాయి అభినందించారు. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి నెల మొదటి శనివారం రౌండ్ టేబుల్ ఇండియా స్పోర్ట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే



జాతీయస్థాయి బధిరుల ఆటల పోటీల్లో కరీంనగర్ ప్రభుత్వ బదిరుల ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. వివిధ పోటీల్లో 15 మంది బాలికలు, 22 మంది బాలురు పాల్గొని ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచి 12 బహుమతులు సాధించినట్లు ప్రధానోపాధ్యాయుడు ఉదయ్ కుమార్,ఉపాధ్యాయుడు మోహన్ రావు తెలిపారు.

# కరీంనగర్ వార్త

## ఆదర్శ పాఠశాల విద్యార్థులకు సైన్స్ టాలెంట్ టెస్ట్

**శంకరపట్నం, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు ఈనెల 28 న జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం హుజరాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కేశవపట్నం మోడల్ స్కూల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ



సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించి మంచి ప్రతిభ కనబరిచిన మొదటి ఆరుగురి విద్యార్థులకు బహుమతులను మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వి.సరిత చేతుల మీదుగా ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ రిటైర్డ్ టీచర్ బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సరిత మాట్లాడుతూ, గంగిశెట్టి మధురమ్మ అమ్మ మెమోరియల్ ట్రస్ట్ నిర్వహిస్తున్న సేవ కార్యక్రమాలు ఆనందదాయకమని విద్యార్థుల్లో ఉన్న ప్రతిభాను వెలికి తీయడం కోసం ఇలాంటి టాలెంట్ టెస్ట్ లు ఉపయోగపడతాయ అన్నారు. ఈ సైన్స్ టాలెంట్ టెస్ట్ లో ప్రథమ, ద్వితీయ బహుమతులు పి.రఘునాథ్ రెడ్డి,జి అభినయ్ లకు శంకర్ నారాయణ డిక్షనరీలు మెమొంటోలు మరో నలుగురికి కన్సోలేషన్ ప్రైజులు సాయి గణేష్, సిహెచ్ పూజిత, ముసాబు,అచ్యుత్ లకు హ్యాండి డిక్షనరీ మరియు మెమొంటోలను అందించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ అధ్యాపకులు కనక లక్ష్మి, నాగమణి, ప్రభాకర్, తో పాటు ఉపాధ్యాయులందరూ పాల్గొన్నారు.

## వార్త 2025 డైరి ఆవిష్కరణ

**తిమ్మాపూర్, ప్రభాత వార్త**

కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని ఎనిమిదవ డివిజన్ అలుగునూర్ వార్త



యూనిట్ కార్యాలయంలో మంగళవారం వార్త రీజినల్ మేనేజర్ జాగు వెంకట్ రత్నం చేతుల మీదుగా వార్త డైరీ ని ఆవిష్కరణ చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా జర్నలిస్ట్ లందరికి డైరీ లను అందజేశారు. ఈ కార్యక్రమం అజయ్ కుమార్, రమేష్, బాబు,యాదగిరి, రాజేందర్, శేఖర్,సధాన ందం,రమేష్ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు మండల స్థాయి ఫిజికల్ సైన్స్‌టాలెంట్ టెస్ట్

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

ఫోరం ఆఫ్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ (ఎఫ్‌పిటిఎస్) ఆధ్వర్యంలో మంగళవారం మండల స్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ 2024 - 25 జమ్మికుంట బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ టాలెంట్



టెస్ట్‌లో విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపిక కావడం జరిగింది. జెడ్‌పిహెచ్‌ఎస్ కొత్తపల్లి నుండి బి. అమర్నాథ్ ప్రథమ స్థానంలో, జడ్‌పిహెచ్‌ఎస్ బాయ్స్ జమ్మికుంట నుండి జె. ఆశ్లేష, జడ్‌పిహెచ్‌ఎస్ కొత్తపల్లి నుండి ఎం. రాహుల్, కేజీబీవీ జమ్మికుంట నుండి పి. శివ సాయి, హర్షిత ద్వితీయ స్థానంలో నిలిచారు. జెడ్‌పిహెచ్‌ఎస్ కోరపల్లి నుండి పి. స్పందన, కేజీబీవీ జమ్మికుంట నుండి టి. సుప్రజ తృతీయ స్థానంలో నిలిచారు. జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులు 11.02.2025 న జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ లో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి హేమలత, జెడ్‌పిహెచ్‌ఎస్ బాలురు జమ్మికుంట ప్రధానోపాధ్యాయులు ఎన్. సదానందం, ఎఫ్‌పిఎస్‌టి జిల్లా సెక్రెటరీ దేవదాసు, మండల ఎఫ్‌పిఎస్‌టి బాధ్యులు ఏం. స్వామి, వి. స్రవంతి, ఏం. సంతోష్ కుమార్, మండల ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు సురేఖ, స్రవంతి, బాలమణి, జయలక్ష్మి, కృష్ణమూర్తి, సతీష్, భాస్కర్ రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాట్ లోకి అక్రమంగా ప్రవేశించిన వ్యక్తులపై కేసు నమోదు

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపెల్లికి చెందిన ఎండి. ఆరిఫ్ ఉద్దీన్ అనే వ్యక్తి ప్లాట్ లోకి కొందరు వ్యక్తులు అక్రమంగా ప్రవేశించారని పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. వారు మొగిలి లింగారెడ్డి అనే వ్యక్తి నుండి తేదీ 6.12.2023 న సర్వేనెంబర్ 464 లోని ఫ్లాట్ నంబర్ నాలుగుని కొనుగోలు చేసి అట్టి భూమిని 4776/2023 భూమిని తన భార్య ఉమ్మే రూమాన్ డాటర్ ఆఫ్ నాసరుద్దీన్ అను ఆమె పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించుకొని తన ఫ్లాట్ వరకు హద్దులు పాతుకున్నారు. ప్రతివాదులు అయిన కాటిపల్లి రాజు, కాటిపల్లి సంధ్య, కాటిపల్లి లక్ష్మి అనువారు ఆ భూమికి నకిలీ పేపర్లు తయారు చేసి అక్రమంగా ఆ భూమిని షేక్ షబీర్ అలీ, అంబాల రాజు లా సహకారంతో భూమిని కబ్జా చేయడానికి సోమవారం 03.02.2025 న తాటిపల్లి రాజు, సంధ్య, లక్ష్మి, షేక్ షబ్బీర్ అలీ, అంబాల రాజు కలిసి మా ఫ్లాట్లోకి అక్రమంగా ప్రవేశించి ఫ్లాట్ యొక్క హద్దురాల్లు పీకేసి, మొరం కొట్టించి టెంటు వేసుకున్నారు. ఈ భూమి మాది అని అడగగా వారు మమ్మల్ని బూతులు తిడుతూ చంపుతానని బెదిరిస్తున్నారని ప్రెస్ మీట్ పెట్టి ఈ భూమి మాదే అని మీడియా ముందు మమ్మల్ని బదనం చేస్తున్నారని, ఓనర్స్ అయినా మమ్మల్ని దొంగలుగా చూపిస్తున్నారని దరఖాస్తు ఇవ్వగా మంగళవారం తాటిపల్లి రాజు, తాటిపల్లి లక్ష్మి, కాటిపల్లి సంధ్య, షేక్ షబ్బీర్ అలీ, అంబాల రాజు లపై కేసు నమోదు చేశారు.

## ప్రధాని మోడి ఫ్లెక్సీ కి పాలాభిషేకం

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

కేంద్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రయోజనాల కోసం బడ్జెట్ ప్రవేశపెట్టినందుకు హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మోడి చిత్రపటానికి బిజెపి నాయకులు పాలాభిషేకం జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ స్థితిగతినే మారుస్తుందని అన్నారు. బడ్జెట్ కేటాయింపులన్ని వికసిత్ భారత్ లక్ష్యంగానే జరిగాయని, అన్ని వర్గాలకు న్యాయం చేసే విధంగా కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ చారిత్రక బడ్జెట్ ను ప్రవేశపెట్టారని అన్నారు. బడ్జెట్ లో రక్షణ, విద్య, వైద్యం,



వ్యవసాయం, స్కిల్ డెవలప్ మెంట్ లకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని, అందుకు తగిన విధంగా బడ్జెట్ లో భారీగా నిధులు కేటాయించారని అన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డు పరిమితి మూడు లక్షల నుండి 5 లక్షల వరకు పెంపు, పప్పు ధాన్యాల ఉత్పత్తికి సమృద్ధి పథకం, పండ్లు, కూరగాయల ఉత్పత్తికి కొత్త పథకం ప్రారంభం చేయడం, పిఎం ధన్ ధాన్య కృషి యోజన పేరుతో కొత్త పథకాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టడం లాంటివి రైతాంగానికి ఎంతో తోడ్పాటునిస్తాయన్నారు. ఆదాయ పన్ను పరిమితిని పెంచడం మధ్య తరగతి ఉద్యోగులకు ప్రయోజనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు, నాయకులు గంగిశెట్టి రాజు, గంగిశెట్టి ప్రభాకర్, నల్ల సుమన్, కొలిపాక శ్రీనివాస్, నరాల రాజశేఖర్, తిప్పబత్తిని రాజు, సబ్బని రమేష్, యాళ్ల సంజీవరెడ్డి, పోతుల సంజీవ్, బొరగాల సారయ్య, మోలుగురి నగేష్, చింతల కిరణ్, బూత్ అధ్యక్షులు ఆవుల సదయ్య, రాజేష్ ఖన్నా, మోలుగురి రాజు, కొండల్ రెడ్డి, తాళ్లపల్లి దేవేంద్ర, సబ్బని మాధవి, మాడిశెట్టి చందర్, కుసుమ సమ్మయ్య, హృతిక్ తదితరులు పాల్గొన్నారు.

**-- కమలాపూర్ లో....**

బిజెపి మండల ప్రెసిడెంట్ ర్యాకం శ్రీనివాస్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమర్పించిన కేంద్ర బడ్జెట్‌ను ప్రశంసిస్తూ కమలాపూర్ మండల సెంటర్‌లో బిజెపి నాయకులు ప్రధానమంత్రి మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ భూపతి, జెట్టి సారంగా పాణి, భోగి భిక్షపతి, ఆకాశ్, తూర్పటి భాస్కర్, బండి సురేష్, తాడెం రాజేందర్, పెండ్యాల తిరుపతి రెడ్డి, బుర్ర కుమారస్వామి, కనుకుంట్ల బ్రహ్మచారి, చెరిపెల్లి రతన్ కుమార్, పిట్టల సతీష్, చిట్టి సుందరయ్య, పోతిరెడ్డి శంకర్, మిడిపెల్లి రాజు, పులి సాంబయ్య, సాయి, గుర్రం సురేష్, బండి వినయ్, సాగర్, పుష్కూరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## పరీక్ష ఒత్తిడిని తగ్గించడానికి టెలి మెంటల్ హెల్త్ సర్వీసెస్ సేవలు

### -- సైకియాట్రిస్ట్ డాక్టర్ ప్రహసత్

కమలాపూర్, ప్రభాత వార్త:

పరీక్ష ఒత్తిడిని తగ్గించడానికి టెలి మెంటల్ హెల్త్ సర్వీసెస్ సేవలు అందుబాటులో ఉన్నాయని సైకియాట్రిస్ట్ డాక్టర్ ప్రహసత్ తెలిపారు. సైకియాట్రిస్ట్ డాక్టర్ ప్రహసత్ మంగళవారం కమలాపూర్ ఎంజెపిటిబిసి జూనియర్ కళాశాల విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ..... విద్యార్థులు భయపడుతూ చదివితే చదివిన విషయాలను మరిచిపోయే ప్రమాదం ఉందని, భయం లేకుండా పరీక్షలు రాయాలని, ఏదైనా సమస్య వచ్చినప్పుడు టేలిమానస్ 14416 కి కాల్ చేసి మీ యొక్క సమస్యలను పరిష్కరించుకోవచ్చు అన్నారు. అలాగే పరీక్షల సమయంలో విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లల యొక్క మానసిక పరిస్థితి ఎలా ఉందో గమనించాలని, సెల్ ఫోన్ కు దూరంగా ఉండాలని, పిల్లలను ఇతర పిల్లలతో పోల్చకుండా వారికి ఏమైనా సమస్య వచ్చినట్టు తెలిస్తే మేమున్నామని భరోసా ఇవ్వాలి అని సూచించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ విద్యార్థులకు సమస్యలు ఉంటే ప్రతి నెల మొదటి మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రము కమలాపూర్ నందు సైకియాట్రిస్ట్ డాక్టర్ ప్రహసిత్ అందుబాటులో ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కవితా రెడ్డి, లెక్చరర్స్, సోషల్ వర్కర్ నరేష్ పాల్గొన్నారు.




# హుజూరాబాద వార్త



## ఎస్‌సి, ఎస్‌టి కేసులో విచారణ చేపట్టిన కాజీపేట ఏసిపి తిరుమల్

కమలాపూర్, ప్రభాత వార్త:

కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండలం పాతర్లపల్లి గ్రామానికి చెందిన నందికొండ రాజు తండ్రి కొమురయ్య (ఎస్సీ మాదిగ) అనునతడు తేదీ: 01. 02.2025 శనివారంన తనకున్న రెండెకరాల భూమి కోసం కాలువ తీస్తున్న క్రమంలో పాతర్లపల్లి గ్రామానికి చెందిన కొడారి ఐలు కొమురు, కొడారి తిరుపతి, కొడారి స్వరూప, నాల శ్యామల, మర్రిపల్లిగూడెం గ్రామానికి చెందిన సల్వాల కుమారస్వామి వీరందరూ అతడిని మాదిగ లంజా కొడకా అని కులం పేరుతో తిట్టి కాలువ తవ్వకుండా అడ్డుకున్నారు. ఈ విషయంపై శనివారం (01.02.2025) వారిపై కమలాపూర్ పోలీస్ స్టేషన్ నందు రాజు ఫిర్యాదు చేయగా, అతడి ఫిర్యాదు మేరకు వారిపై ఎస్‌సి, ఎస్‌టి కేసు నమోదు చేసినట్లు సిఐ హరికృష్ణ తెలిపిన విషయంపై మంగళవారం నమోదైన కేసు విషయం విచారణలో భాగంగా కాజీపేట ఏసిపి ముప్పాల తిరుమల్ మర్రిపల్లి గూడెం గ్రామాన్ని సందర్శించారు. ఎస్‌సి, ఎస్‌టి కేసు విషయంలో సాక్షులను విచారణ జరిపినట్లు సిఐ హరికృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా వారి వెంట ఎస్ఐ వీరభద్ర రావు ఉన్నారు.



## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

### -- జమ్మికుంట సిఐ వరంగంటి రవి

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

వాహనదారులు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని జమ్మికుంట సిఐ వరంగంటి రవి అన్నారు. జమ్మికుంట పట్టణంలోని బస్టాండ్ సమీపంలో జమ్మికుంట సిఐ వరంగంటి రవి ఆధ్వర్యంలో వాహనదారులకు రోడ్డు భద్రత నియమాల పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు. మంగళవారం జమ్మికుంట పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు ప్రమాదాల గురించి రోడ్డు భద్రత ప్రోగ్రాం పెట్టి ప్రజల్లో మార్పు వచ్చేలా వారికి ట్రాఫిక్ రూల్స్ చెప్పడం జరిగింది. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనానికి సంబంధించిన పేపర్లు, ప్రతి వాహనానికి ఇన్సూరెన్స్ ఖచ్చితంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట సిఐ వరంగంటి రవి, పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.



## సైన్స్ తో శాస్త్రీయ అవగాహన

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

విద్యార్థులు జీవితంలో ఎంతో ఎదగడానికి సైన్స్ ఉపయోగపడుతుందని, తద్వారా శాస్త్రీయ అవగాహన పెరుగుతుందని పలువురు వక్తలు అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మండల స్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ ఫిజికల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో జరిగింది. మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఈ పరీక్షలో పాల్గొన్నారు. బహుమతులు పొందిన వారిలో యశ్వంత్ రెడ్డి, మేరీ ఏంజిల్, సాహిత్య, గ్రీష్మ, అస్మిత, సహస్ర లు విజేతలుగా నిలిచారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఎంఈఓ భూపతి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయురాలు డిఎం శోభారాణి, ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు ఉయ్యాల శంకర్, మండల బాధ్యులు మల్లేశం, మమత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సింగరేణిని ముంచిందే బిఆర్ఎస్, టిబిజికెఎస్

### - కల్వకుంట్ల కవిత వ్యాఖ్యలను ఖండించిన జనక్

గోదావరిఖని, ప్రభాతవార్త.

గత బిఆర్ఎస్ ప్రభుత్వం, గత సింగరేణి గుర్తింపు సంఘం టిబిజికెఎస్‌లు సింగరేణిని పదేళ్లలో నిండా ముంచాయని ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ ఆరోపించారు. పెద్దపల్లి పర్యటనలో భాగంగా ఐఎన్‌టియుసి, కాంగ్రెస్‌పై కవిత చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండిస్తూ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ సింగరేణి కార్మికులకు ఎన్నో హామీలు ఇచ్చి విఫలం అయ్యారని అన్నారు. శ్రీరాంపూర్‌లో పది వేల క్వార్టర్లు కడతామన్నాడని, కట్టాడా అని ప్రశ్నించారు. మారుపేర్ల మార్పు గురించి మాట్లాడిన కవిత గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో పదేళ్ల ఏం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. కవిత ఎంపిగా ఉన్నప్పుడు బొగ్గు బ్లాకుల వేలం వేయటం కోసం బిజెపి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఎంఎండిఆర్ యాక్ట్‌కు మద్ధతు తెలిపిన సంగతికి తెలిసిందేనని, 10 ఏళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్, సింగరేణిలో గుర్తింపు సంఘంగా ఉన్న టిబిజికెఎస్ నాయకులు సింగరేణి కార్మికుల రక్తం తాగితే కోల్‌బెల్ట్ ఏరియాలో కార్మికులు టిబిజికెఎస్‌ను బొంద పెట్టారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వయో పరిమితి 35 నుంచి 40 సంవత్సరాలకు పెంచామని, నూతన బొగ్గు



గనుల ప్రారంభానికి కృషి చేస్తున్నామని ఇలా ఎన్నో సమస్యలను పరిష్కరించామని అన్నారు. గత గుర్తింపు సంఘం ఎన్నికల్లో పోటీ చేస్తే ఎన్ని ఓట్లు వచ్చాయో కవిత తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందని హితవు పలికారు.

# ఎస్‌పిలో ఫైల్ క్లైఫ్ సైకిల్ మెనేజ్మెంట్‌పై ఒక రోజు శిక్షణ

### - కల్వకుంట్ల కవిత వ్యాఖ్యలను ఖండించిన జనక్

గోదావరిఖని, ప్రభాతవార్త.

గత బిఆర్ఎస్ ప్రభుత్వం, గత సింగరేణి గుర్తింపు సంఘం టిబిజికెఎస్‌లు సింగరేణిని పదేళ్లలో నిండా ముంచాయని ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ ఆరోపించారు. పెద్దపల్లి పర్యటనలో భాగంగా ఐఎన్‌టియుసి, కాంగ్రెస్‌పై కవిత చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండిస్తూ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ సింగరేణి కార్మికులకు ఎన్నో హామీలు ఇచ్చి విఫలం అయ్యారని అన్నారు. శ్రీరాంపూర్‌లో పది వేల క్వార్టర్లు కడతామన్నాడని, కట్టాడా అని ప్రశ్నించారు. మారుపేర్ల మార్పు గురించి మాట్లాడిన కవిత గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో పదేళ్ల ఏం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. కవిత ఎంపిగా ఉన్నప్పుడు బొగ్గు బ్లాకుల వేలం వేయటం కోసం బిజెపి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఎంఎండిఆర్ యాక్ట్‌కు మద్ధతు తెలిపిన సంగతికి తెలిసిందేనని, 10 ఏళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్, సింగరేణిలో గుర్తింపు సంఘంగా ఉన్న టిబిజికెఎస్ నాయకులు సింగరేణి కార్మికుల రక్తం తాగితే కోల్‌బెల్ట్ ఏరియాలో కార్మికులు టిబిజికెఎస్‌ను బొంద పెట్టారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి



రాగానే వయో పరిమితి 35 నుంచి 40 సంవత్సరాలకు పెంచామని, నూతన బొగ్గు గనుల ప్రారంభానికి కృషి చేస్తున్నామని ఇలా ఎన్నో సమస్యలను పరిష్కరించామని అన్నారు. గత గుర్తింపు సంఘం ఎన్నికల్లో పోటీ చేస్తే ఎన్ని ఓట్లు వచ్చాయో కవిత తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందని హితవు పలికారు.

## రథసప్తమి వేడుకలో కోలాట బృందం

గోదావరిఖని, ప్రభాతవార్త.

తిరుమల తిరుపతి దేవస్థానం రథసప్తమి వేడుకల్లో శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో కోలాటం మాస్టర మేడి తిరుపతి ఆధ్వర్యంలో గోదావరిఖని, యైటింక్లయిన్‌కాలనీ, రామగుండం, మంచిర్యాల తదితర ప్రాంతాల నుంచి 200 మంది కోలాటం ఆడేందుకు వారికి అవకాశం లభించింది. ఈ సందర్భంగా స్వామివారి 4వ మాడ వీధుల యందు వివిధ వాహన సేవలలో కోలాటం ఆడటం జరిగిందని తిరుపతి తెలిపారు. సూర్య ప్రభ వాహనం, హనుమాన్ వాహనం, గరుడ వాహనం, చంద్రప్రభ వాహనం తదితర వాహనల ముందు కోలాటం ఆడినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయ లక్ష్మి, ప్రమీల, లత, అన్నపూర్ణ, క్రాంతి, లక్ష్మి కళ, వెంకట్ రెడ్డి, భవానీ, శ్రీను తదితరులున్నారు.

## బడ్జెట్ ప్రతులను దహనం చేసి నిరసన

గోదావరిఖని, ప్రభాతవార్త.




కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ కార్మిక, ప్రజా, వ్యతిరేకమని ఆరోపిస్తూ సిపిఎం ఎన్టీపీసీ రామ గుండం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో రామగుండం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ముందు బడ్జెట్ ప్రతులను మంగళవారం దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏరియా కార్యదర్శి ఎం.రామాచారి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక బడ్జెట్ అని, ఉపాధి అవకాశాలు పెంచే దిశగా లేదని, అసంఘటిత కార్మికుల సంక్షేమం, కాంట్రాక్టు కార్మికుల కనీస వేతనాల పెంపు, రైతుల గిట్టుబాటు ధర తదితర అంశాలను ప్రస్తావించలేదని అన్నారు. దేశానికి పట్టుకొమ్మలు లాంటి ఇన్సూరెన్స్ రంగంలో 100శాతం ప్రైవేట్ పెట్టుబడులు ఆహ్వానిస్తున్నారని, ఇలాంటి చర్యలు మానుకోవాలని అన్నారు. ప్రజల, కార్మికుల కొనుగోలు శక్తిని పెంచే విధంగా, ఉపాధి అవకాశాలు పెంచే విధంగా బడ్జెట్‌ను సవరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎన్.బిక్షపతి, పి.నాగలక్ష్మి, గీట్ల లక్ష్మారెడ్డి, తుంగపిండి మల్లేష్, మార్త పోచం, మగ్గిడి ఎల్లయ్య, దాసరి కృష్ణ, కీర్తి వెంకటేష్, నర్సింగ్, రాములు, రాజు తదితరులున్నారు.

## ఎమ్మెల్యేను విమర్శించే నైతిక హక్కు రియాజ్‌కు లేదు

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్‌ను, ఐఎన్‌టియుసి యూనియన్‌ను విమర్శించే నైతిక హక్కును హెచ్ఎంఎస్ నేత రియాజ్ లేదని ఐఎన్‌టియుసి నాయకులు జనగామ శ్రీనివాస్ గౌడ్, అరగంటి కృష్ణ, బేబీ శ్రీనివాస్ హెచ్చరించారు. మంగళవారం గోదావరిఖనిలో వారు విలేకరులతో మాట్లాడారు. ఓసిపి 5లో కార్మికులకు అధికారులు నోటీసులు ఇవ్వడంతో వెంటనే రామగుండం ఎమ్మెల్యే దృష్టికి తీసుకు పోయామని, దీంతో స్పందించిన ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి కార్మికులకు ఇచ్చిన నోటీసులను రద్దు చేయించాడని, ఈ విషయంలో హెచ్ఎంఎస్ నేత రియాజ్ తలదూర్చి విమర్శలు చేయడం సరైంది కాదని అన్నారు. సింగరేణి కార్మికుల హక్కుల సాధన, సమస్యల పరిష్కారం కోసం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, ఐఎన్‌టియుసి యూనియన్ ఎల్లప్పుడూ ముందుండి పని చేస్తున్నాయని, దీన్ని జీర్ణించుకోలేక రియాజ్ స్థాయిని మించి విమర్శలు చేస్తున్నాడని, ఇలా విమర్శలు చేస్తూ కార్మికులు తరిమికొడతారని హెచ్చరించారు.

## క్యాన్సర్‌పై అవగాహన

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి రామగుండం ఏరియా ఆసుపత్రిలో ఎసిఎంఓ డాక్టర్ కిరణ్ రాజ్ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య విభాగం వారు క్యాన్సర్‌పై ఉద్యోగులకు, పేషంట్‌లకు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్జీ 1 ఏరియా ఆరోగ్య అధికారి డాక్టర్ కె.పద్మ ఉద్యోగస్తులకు క్యాన్సర్ గురించి, వాటి నివారణ చర్యల గురించి వివరించారు. అనంతరం క్యాన్సర్‌పై అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు.

# పెద్దపల్లి వార్త



## మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన అన్నయ్యగౌడ్

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ గా మహమ్మద్ నియాజ్ ఇటీవల నూతనంగా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా ఆయనను మంగళవారం జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, పలువురు కౌన్సిలర్లు మైనారిటీ సంఘం నాయకులు తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా సుల్తానాబాద్ పట్టణ స్థితిగతులపై అన్నయ్య గౌడ్ కమిషనర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో దున్నపోతుల రాజయ్య, రఫీక్, పుచ్చు, వసీం తదితరులు ఉన్నారు.

## లక్ష డప్పులు, వేల గొంతులు పోస్టర్ ఆవిష్కరణ

జూలపల్లి,ప్రభాతవార్త:

లక్ష డప్పులు,వేల గొంతులలో భాగంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎక్కిరాల స్వామి,జిల్లా అధ్యక్షులు అంబాల రాజేందర్,చిలుక ఆనంద్ ఆధ్వర్యంలో జూలపల్లి మండల కేంద్రంలో మంగళవారం రోజున అంబేద్కర్ విగ్రహం ఆవరణలో వాల్ పోస్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎక్కిరాల స్వామి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధనకై ఎమ్మార్పీఎస్ దళపతి మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరిగే మాదిగ భారీ సాంస్కృతిక ప్రదర్శనలో మాదిగ కులస్తులు పెద్ద ఎత్తున పాల్గొనాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నెరువట్ల రామస్వామి, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మామిడిపెల్లి కాంతయ్య,కన్నం రామ నారాయణ,మండల ఉపాధ్యక్షులు సిపెల్లి అంజయ్య, కొంకటి లక్ష్మణ్,వడ్లూరి అంజయ్య, కొంకటి అజయ్,మామిడిపల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ తహశీల్దార్‌గా రామ చంద్రరావు

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



స్తుల్తానాబాద్ తాసిల్దార్‌గా బి. రామ చంద్రరావును నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. సుల్తానాబాద్ తహసిల్దారుగా విధులు నిర్వ హిస్తున్న మధుసూదన్ రెడ్డిని ముత్తారం మండలానికి బదిలీ చేస్తూ, రామ గిరి మండల తాసిల్దారుగా విధులు నిర్వహిస్తున్న రామచంద్ర రావు ను సుల్తానాబాద్ తాసిల్దార్‌గా నియమిస్తూ జిల్లా కలెక్టర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

## శ్రీ చైతన్య విద్యార్థులకు అవగాహన

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం ఎన్టీపీసీ టౌన్ షిప్‌లోని శ్రీ చైతన్య ప్రైమరీ విద్యార్థులకు యాజమాన్యం ప్రజా సేవ విభాగాలకు సంబంధించి కార్యాలయాలపై మంగళవారం అవగాహన క్షేత్ర స్థాయిలో నిర్వహించారు. ఇందులో భాగంగా గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్, గోదావరిఖని ఆర్టీసీ బస్ డిపో, పెట్రోల్ బంక్, పోస్టాఫీస్ కార్యాలయాలను సందర్శించారు. ముందుగా గోదావరిఖని వన్‌టౌన్ సిఐ ఇంద్ర సేనా రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ కె.రమేష్, ఎల్.భూమేష్ విద్యార్థులకు పోలీస్ స్టేషన్ వ్యవస్థ గురించి, సమాజంలో విద్యార్థులు చిన్న నాటి నుంచే సత్ప్రవర్తనతో మెలగాలని అవగాహన కల్పించారు. అనంతరం ఆర్టీసీ బస్సు డిపో, పెట్రోల్ బంక్ నిర్వహణ, ఎన్టీపీసీలోని పోస్టాఫీస్‌లను సందర్శించారు ప్రిన్సిపల్ ఉదయ్ కుమార్, వైస్ ప్రని ఇసపల్ నమ్రత, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నరేంద్ర కుమార్, డీన్ అనిల్, ప్రైమరీ ఇన్‌ఛార్జి శైలజ, పిఈటి శృతి, ఉపాధ్యాయులున్నారు.



# మాలలను అణిచివేసేందుకు కుట్ర చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### శాసనమండలి ఆమోదాన్ని ఉపసంహరించుకోవాలి ..

### ఐక్యంగా ఉన్న దళితులను విడగొట్టాలని కుట్ర ..

### మాల మహానాడు అధ్యక్షులు కునమల్ల చంద్రయ్య



**చొప్పదండి ప్రభాతవార్త** మాలలను అణిచివేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పన్నుతుందని మాల మహానాడు మండల శాఖ అధ్యక్షులు కునమల్ల చంద్రయ్య అన్నారు ఈ మేరకు తెలంగాణ శాసనమండలిలో రిజర్వేషన్ బిల్లును ఆమోదించడాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు ఐక్యంగా ఉన్న దళితులను విడగొట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆరోపించారు ప్రతి మాల సైనికుడు రిజర్వేషన్లు ఆమోదిస్తే తీవ్రస్థాయిలో ఆందోళన చేస్తారని అన్నారు 2011 ప్రకారం రిజర్వేషన్లు ఏ విధంగా చేస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు 2024 లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కుల గణనాల్లో పూర్తి వివరాలు ఉన్నాయని 2024 ప్రకారం అమలు చేయకుండా 13 సంవత్సరాల గ్యాప్ తో ఏ విధంగా రిజర్వేషన్లు అమలు చేస్తారని ఆందోళన చెందారు అసెంబ్లీలో కూడా బిల్లు పాస్ చేస్తే అడ్డుకుంటామని హెచ్చరించారు మాలలు దళితులంతా ఐక్యంగా ఉండాలని భావనతో ఉన్నారని రిజర్వేషన్ చేయాలని భావిస్తే 2024 జనాభా లెక్కల ప్రకారం చేయాలని డిమాండ్ చేశారు మాలల సహనాన్ని ఓపికను రేవంత్ రెడ్డి సర్కార్ పరీక్షిస్తుందని అన్నారు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం మాలలపై విషం చిమ్ముతున్నారని అన్నారు తక్షణమే రిజర్వేషన్ ప్రక్రియను ఉపసంహరించుకోవాలని లేకుంటే జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు దీనిపై మాలల కార్యచరణ త్వరలో సిద్ధమవుతుందని జరిగే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు

## చొప్పదండి వార్త

## రోడ్డు ప్రమాదంలో ఎస్సై మృతి తో ఆర్నకొండలో విషాద ఛాయలు

చొప్పదండి ప్రభాతవార్త



మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామానికి చెందిన ఎస్సై కొక్కుల శ్వేత జగిత్యాల జిల్లాలోని గొల్లపల్లి మండల పరిధిలోని చిలువకోడూరు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదం లో మృతిచెందగా ఆర్నకొండ గ్రామంలో విషాద ఛాయలు నెల కొన్నాయి జగిత్యాల్ జిల్లా కేంద్రం లోని డి సి ఆర్ బి లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న శ్వేత విధి నిర్వహణలో భాగంగా జగిత్యాలకు వెళుతుండగా చిలువ కోడూర్ సమీపంలో ద్విచక్ర వాహాన్ని ఢీ కొట్టి చెట్టును ఢీకొన్న సంఘటనలో ఆమె అక్కడికక్కడే మృతి చెందారు దీంతో ఎస్ఐగా ఎదిగిన కూతురును పోగొట్టుకున్న తల్లిదండ్రులు గ్రామస్తులు బంధువులు బోరున విలపించారు ఆర్నకొండ గ్రామంలో సాయంత్రం అంత్యక్రియలను నిర్వహించారు

## పట్టభద్రుల ఎన్నికలలో నరేందర్ రెడ్డిని గెలిపించాలి..

### కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న రెడ్డి



**రామడుగు ప్రభాతవార్త** పట్టభద్రుల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి నరేందర్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని గోపాలరావుపేట మాజీ సర్పంచ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న వెంకట్రాంరెడ్డిలు అన్నారు ఈ మేరకు సత్య ప్రసన్నారెడ్డి మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలిగా నియా మకం ఆయన సందర్భంగా శంకరా పట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు చెంతరెడ్డి పద్మ మాజీ మానకొండూరు మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు కవ్వపద్మ మానకొండూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాజీ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు పాకాల వందన లు కలిసి శుభాకాంక్షలు తెలిపిన సందర్భంగా వారు మాట్లాడారు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని అంటారు

## గురుకుల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

### ప్రిన్సిపల్ ఎల్ స్వాతి

**చొప్పదండి ప్రభాతవార్త** సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు చొప్పదండి సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల బాలికల కళాశాల ప్రిన్సిపల్ ఎల్ స్వాతి తెలిపారు ఫిబ్రవరి 2తో ముగిసిన దరఖాస్తు గడువును ఫిబ్రవరి 6 వరకు పొడిగించినట్లు తెలిపారు అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు ప్రస్తుతం 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు 5వ తరగతిలో ప్రవేశం కోరుతూ దరఖాస్తు చేసుకోవాలని అన్నారు 6 నుండి 9 తరగతుల వరకు మిగిలిన ఖాళీలను భర్తీ చేసేందుకు కూడా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారని తెలిపారు అర్హతకలిగిన విద్యార్థులు మీసేవ లో దరఖాస్తులు సమర్పించుకోవాలని కోరారు

## ఘనంగా రథసప్తమి వేడుకలు

ప్రభాతవార్త బీర్పూర్.



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లోని తుంగూరు గ్రామంలో రధసప్తమి సందర్భంగా శ్రీ సూర్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో పూజలు హోమాధి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించి వేడుకలు జరుపుకున్నారు. పూజా కార్యక్రమాలు హోమం అనంతరం భక్తులందరికీ అన్నదానం నిర్వహించి ప్రసాదాలు అందజేశారు. తుంగూరు గ్రామంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి గుట్ట దగ్గరలో మరో గుట్టపై నేలవైన సూర్యుడి విగ్రహానికి ప్రతి ఏటా ఘనంగా పూజలు నిర్వహిస్తారు. కంటికి కనబడే దైవం సూర్యుడు అని ప్రకృతి రూపంలో ప్రపంచాన్ని రక్షిస్తూ సంరక్షిస్తూ మతాలకతీతంగా అందరూ ఆరాధించే ఏకైక దైవం సూర్యనారాయణుడని అటువంటి సూర్యుని పూజించడం చాలా ఆరోగ్య ప్రదాకమని సూర్యదేవుని వరప్రసాదం వలన కోరిన కోర్కెలు తీరుతాయని రథసప్తమి రోజున సూర్యుడికి పూజలు చేసిన వారికి అనుకున్న కోరికలు నెరవేరుతాయి అని శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూర్య దేవాలయ కమిటీ సభ్యులు రమేష్, మాజీ సర్పంచ్ శ్రీమతి జితేందర్, మాజి ఎంపీటీసీ మల్లీశ్వరి తిరుపతి, బీర్పూర్ మాజీ సర్పంచ్ శిల్ప రమేష్, సారంగాపూర్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి, మంగేలా మాజీ సర్పంచ్ బనక శంకర్, మరియు వివిధ గ్రామాల ప్రజలు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జగిత్యాల ఆవుల రక్షణకు రేడియం నెక్ బెల్ట్‌లను అమర్చిన భజరంగ్ దళ్ నాయకులు.

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త..



జగిత్యాల పట్టణంలోని రాత్రి వేళల్లో వీధులు, రోడ్లపై విచ్చలవిడిగా సంచరించే పశువుల ను వాహనాలు ఢీకొనడం వల్ల జరిగే ప్రమాదాలను అరి కట్టేందుకు విశ్వహిందూ పరిషత్ భజరంగ్ దళ్ నాయకులు ఆధ్వర్యం లో ఆవులకు రేడియం నెక్ బెల్ట్‌ల ను అమర్చారు .ఈ సందర్భంగా నాయ కులు మాట్లాడుతూ ఎద్దులు మరియు ఆవులకు రేడియం నెక్ బెల్ట్‌లను అమర్చడం మంగళవారం ప్రారంభించామని ఈ బెల్ట్ చీకటిలో మెరుస్తాయనీ మరియు రోడ్లపై పశువుల ఉనికి పై డ్రైవర్లను అప్రమత్తం చేస్తాయన్నారు ఆవులపై రేడియం బెల్ట్‌లను బిగించ్నడ వల్ల ప్రమాదాలను నివారించడమే కాకుండా వాటిని రక్షించిన వాళ్ళము అవుతాము అని అన్నారు. ఈ కార్య క్రమంలో బి జె ఎం య్యే నాయకులు బిట్టు, జిల్లా సహా కార్యదర్శి గాజోజు సంతోష్ భజరంగ్ దళ్ టౌన్ కన్వీనర్ పాదం మహేందర్ కో కన్వీనర్ విశ్వనాథ్ ,గోరక్ష ప్రముక్ దుర్గం కృష్ణ , సేవా ప్రముక్ రాజ్ వివేక్ ,రవీందర్, విష్ణువర్ధన్, విద్యానాథ్, విజయ్, ఆదిత్య, తదితరులు పాల్గొన్నారు...

## ఘనంగా కల్లేపల్లి అజయ్ బాబు జన్మదిన వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త



చొప్పదండి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కల్లెపల్లి అజయ్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు పురపాలక సంఘం ఒకటో వార్డు మాజీ కౌన్సిలర్ కొట్టే అశోక్ ఆధ్వర్యంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు అజయ్ బాబు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని కాంగ్రెస్ యువత నాయకులు పలువురు దీవించారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పాలూరి ప్రసాద్ నాయకులు పాల్గొన్నారు

## కొనరావుపేట మండలానికి

### రూ.1కోటి 84లక్షల సిఆర్ఆర్ నిధుల మంజూరు

కొనరావుపేట, ప్రభాతవార్త.

వేములవాడ నియోజక వర్గ అభివృద్ధిలో భాగంగా కొనరావుపేట మండలంలోని పలు గ్రామాల్లో నూతన సిసి రోడ్లు, సైడ్ డ్రైన్‌ల నిర్మాణానికి 1కోటి 84లక్షల సిఆర్ఆర్ (సిఎస్‌పి) నిధులు వమంజూరులు అయ్యాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క చొరవతో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కృషితో ఈ నిధులు చేశారు. అభివృద్ధికి నిధులు మంజూరులు చేయడం పట్ల మండల ప్రజలు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు.

## ఓటర్ల జాబితా సవరణపై సమావేశం

నాంపల్లి,4ఫిబ్రవరి,ప్రభాతవార్త:

గ్రామపంచాయతీ ఓటర్లకు సంబందించి నూతనంగా చేర్పులు జరిగిన ఓట్ల జాబితాలో మార్పుల గురించి పొలిటికల్ పార్టీల అధ్యక్షులతో బుధవారం 12:30కి ఎంపిడివో కార్యాలయంలో సమావేశం ఉన్నట్లు ఎంపిడివో ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి వివిద పార్టీల నాయకులు పాల్గొనాలని తెలిపారు.

# క్యాన్సర్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

**- ఐఎంఏ జిల్లా అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్**

**-నంది కమాన్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లోవిద్యార్థులకు క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం**

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



క్యాన్సర్ వ్యాధి పై విద్యార్థులు అవగాహన కలిగి వుండాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగమల్ల శ్రీనివాస్ అన్నారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా వేములవాడ నంది కమాన్ కృష్ణవేణి స్కూల్ లో విద్యార్థులకు క్యాన్సర్ వ్యాధి పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి కాలంలో విద్యార్థులు జంక్ ఫుడ్ తింటూ ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటున్నారని ప్రతి విద్యార్థి పౌష్టికాహారాన్ని తీసుకోవాలని అన్నారు. మానవుల జీవన శైలి వల్లనే క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంటుందని ప్రతి ఒక్కరు క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ముందస్తు పరీక్షల ద్వారా క్యాన్సర్ ను నివారించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ చీకోటి సంతోష్ కుమార్, డాక్టర్ పద్మ లతా తో పాటు విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# వరి పైరుకు అగ్గి తెగులు మొదలు

కొనరావుపేట, ప్రభాతవార్త.

కొనరావుపేట మండలంలోని పలు ప్రాంతాల్లో వరి పైరుకు అగ్గి తెగులు మొదలవుతుందని మండల వ్యవయాధికారులు తెలిపారు. వాతావరణంలో మార్పుల కారణంగా రాత్రి ఉష్ణోగ్రత 20-23 సెంటిగ్రేడ్‌ల మధ్యలో ఉండి గాలిలో తేమ 90శాతం ఉండి మంచు కానీ వర్షపు జల్లులు పడటం వల్ల ఈ తగెలు వస్తుందని, అధికంగా వృద్ధి చెందుతుందని వివరించారు. మోతాదకు మించి యూరియా వినియోగించడం కూడా ఈ వ్యాధి రావడానికి మరో కారణంగా పేర్కొన్నారు. వరి ఆకుల మీద, వెన్ను, మెడ భాగాల మీద, ఆకులపై నూలు కండె ఆకారంతో గోధుమ రంగు మచ్చలు ఏర్పడుతున్నాయని తెలిపారు. మచ్చల మధ్యలో బూడిద రంగు ఉంటుందని, అగ్గి తెగులు సోకిన ప్రాథమిక దశలోనే గుర్తించి, నివారణకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అగ్గి తెగులును గమనించిన వెంటనే రైతులు నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు. తెగులు సోకిన పొలంలో 5శాతం ఆకులు నష్టపోతే ట్రైసైక్లోజోల్ 0.6గ్రాముల/లీటర్ లేదా కాసుగామైన్ 2.5మిల్లీలీటర్లు/లీటర్లు లేదా ఐసోప్రోథయోలిన్ 1.5మిల్లీలీటర్లు/లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలని వివరించారు. సకాలంలో జాగ్రత్తలు



చేపడితే ఈ తెగులు నుంచి పంటను రక్షించుకోవచ్చని స్పష్టం చేశారు.

# బద్ది పోచమ్మకు బోనమెత్తిన భక్తులు

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ బద్ది పోచమ్మ ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు క్యూలైన్లలో బోనాలు నెత్తిన పెట్టుకొని భక్తులు బారులు తీరారు. నైవేద్యం వండుకొని బోనం నెత్తిన పెట్టుకొని ఆట పాటలతో అమ్మవారి ఆలయానికి చేరుకొని భక్తులు బోనాలు సమర్పించుకున్నారు. బద్ది పోచమ్మకు భక్తులు ఒడి బియ్యం, కల్లు శాఖ పెట్టి మొక్కులను తీర్చుకున్నారు. బద్ది పోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ నేపథ్యంలో క్యూలైన్‌లను ఈఓ పర్యవేక్షించారు. భక్తుల రద్దీతో బద్ది పోచమ్మ ఆలయ ప్రాంగణాలు కిక్కిరిసిపోయాయి. అమ్మవారి దర్శనానికి 4గంటల సమయం పట్టింది.

# తీన్మార్ మల్లన్న పై చర్యలు తీసుకోవాలి

**-మండల రెడ్డి సంఘం అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి**

చందుర్తి జనవరి 4 ప్రభాతవార్త:

రెడ్డిలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై చర్యలు తీసుకోవాలని రెడ్డి సంక్షేమ సంఘం మండలాధ్యక్షులు దూది శ్రీనివాసరెడ్డి అన్నారు. మండల రెడ్డి సంఘం ఆధ్వర్యంలో సంఘం నాయకులు మంగళవారం చందుర్తి పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ అంజయ్యకు పిర్యాదు చేశారు, ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న అనుచిత వ్యాఖ్యలతో రెడ్డి సమాజానికి తలంపు తెచ్చే విధంగా ఉందన్నారు, తీన్మార్ మల్లన్న రెడ్డి కులస్తులకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో చందుర్తి మండల రెడ్డి యువజన సంఘం అధ్యక్షులు పూడూరి జీవన్ రెడ్డి నాయకులు ప్రశాంత్ రెడ్డి, రాంరెడ్డి,మహిపాల్ రెడ్డి, ముస్కు మల్లారెడ్డి,నాగిరెడ్డి, తిరుమలరెడ్డి, రాజిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,రవీందర్ రెడ్డి, లచ్చిరెడ్డి,రఘురామరెడ్డి,బాల్ రెడ్డి,నారాయణరెడ్డి, లచ్చిరెడ్డి అజయ్ రెడ్డి,మహేందర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, దామోదర్ రెడ్డి తో పాటు మండలంలోని అన్ని గ్రామాల రెడ్డి సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# రుద్రంగికి నిధులు మంజూరుపై హర్షం

రుద్రంగి ప్రభాత వార్త:

రుద్రంగి మండలానికి 40 లక్షల రూపాయల పీఆర్ ఆర్ నిధులు మంజూరు కావడంతో మంగళవారం మార్కెట్ కమిటీ చైర్మెన్ చెలుకలతిరుపతి, నాయకులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మెన్ చెలుకల తిరుపతి మాట్లాడుతూ వేములవాడ నియోజకవర్గం పరిధిలో అభివృద్ధిలో భాగంగా రుద్రంగి మండలంలోని పలు గ్రామాల్లో నూతన సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీల నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క, సహకారంతో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కృషితో 40 లక్షల రూపాయల పీఆర్‌ఆర్ నిధులు మంజూరు అయ్యాయన్నారు. నిధు లమంజూరుకు కృషి చేసిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్కు కృతజ్ఞతలు తెలిపారు.

# జయవరంలో ఎల్లమ్మ బోనాల పండగ

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



వేములవాడ రూరల్ మండలం జయవరం గ్రామంలో గౌడ సంఘం అధ్యక్షులు సారా నర్సయ్య ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ జమదగ్ని కళ్యాణ వాత్సవంలో భాగంగా బోనాలను తీశారు. ఈ కార్యక్రమంలో జయవరం గ్రామ గౌడ కులస్తులు గ్రామ ప్రజలతోపాటు పరిసర ప్రాంత గౌడ కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఎల్లమ్మ గుడి నిర్మాణానికి విరాళం

కొనరావుపేట, ప్రభాతవార్త.

కొనరావుపేట మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి నిర్మాణంకు గ్రామ తాజా మాజీ సర్పంచ్ మంతెన సంతోష్ రెడ్డి, మంతెన బ్రదర్స్, వినాయక బోర్ వెల్స్ నిర్వహకులు మంతెన మల్లేశం 1,01,016 రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా విరాళం అందించిన మంతెన బ్రదర్స్ పై ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని వేడుకున్నారు. తాజా మాజీ సర్పంచ్ సంతోష్ మాట్లాడుతూ ఎల్లమ్మ గుడి నిర్మాణంలో విరాళం అందించి తాము భాగస్వామ్యులం కావడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.



# వేములవాడ వార్త

## రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడలకు సనుగుల క్రీడాకారుడు ఎంపిక

చందుర్తి జనవరి 4 ప్రభాతవార్త:



అదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఈనెల 4వ తేదీ నుండి 7వ తేదీ వరకు జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడా పోటీలకు చందుర్తి మండలం సనుగుల గ్రామానికి చెందిన ఎండి,ఆజీద్ మేరాజ్ ఎంపికైనట్లు సనుగుల గ్రామ తాజా మాజీ సర్పంచ్ లింగంపల్లి కరుణాకర్ మంగళవారం తెలిపారు, 71 వ సీనియర్ కబడ్డీ క్రీడా పోటీలకు అజిద్ ఎంపిక పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## ఆరోగ్య కార్యక్రమాల్లో లక్ష్యాలు సాధించని వైద్య సిబ్బందిపై చర్యలు

**– జిల్లా వైద్యాధికారి ఎస్ రజిత**

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



జిల్లాలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీల్లో భాగంగా చీర్లవంచ, హనుమాజీపేట, వేములవాడ ఆరోగ్య ఉప కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎస్ రజిత తనిఖీ నిర్వహించారు ఈ తనిఖీల్లో భాగంగా వైద్యాధికారులు మరియు సిబ్బందితో సమీక్ష సమావేశాలు ఏర్పాటుచేసి కేంద్ర ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాల పై సమీక్షించారు. క్యాన్సర్ డే సందర్భంగా మహిళలు రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్, నోటి క్యాన్సర్ లపై ఆరోగ్య అలవాట్లు, ఆహారపు పట్ల జాగ్రత్తగా ఉండి క్యాన్సర్ మహమ్మారిని తరిమి కొట్టాలని అవగాహన కల్పించారు. ఆరోగ్య కార్యక్రమాల్లో లక్ష్యాలు సాధించని వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో చిర్లవంచ వైద్యాధికారి డాక్టర్ శరణ్య, హనుమాజీపేట ప్రాథమిక కేంద్ర వైద్యాధికారి డాక్టర్ దివ్యశ్రీ , ఎం.ఎల్.హెచ్.పి, సి హెచ్ ఓ సత్యనారాయణ మరియు సంబంధిత వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రథసప్తమి సందర్భంగా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో యోగా కార్యక్రమం

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



రథసప్తమి సందర్భంగా వేములవాడ మండల పరిషత్ మునిసిపల్ పార్క్ లో వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో యోగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్య భగవానునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సూర్య నమస్కారాలు, యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా యోగా గురు భూమయ్య మాట్లాడుతూ సూర్యుడి శక్తితోనే ఈ లోకం నడుస్తుందని, ప్రతి ఒక్కరు సూర్య కిరణాల ఆధారంగానే జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. సూర్య భగవానుని కృప కటాక్షాలతోనే లోకం క్షేమంగా ఉంటుందని ప్రతి ఒక్కరూ సూర్య భగవానునికి పూజలు నిర్వహించాలని కోరారు. ఈ సందర్భంగా యోగా గురు భూమయ్య ను వాకర్స్ క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఆర్డిఓ రాజేశ్వర్ తోపాటు వాకర్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభను జయప్రదం చేయండి

కొనరావుపేట, ప్రభాతవార్త.




నేడు రాజన్న సిరిసిల్ల జిల్లాలో జరిగే ఎస్ఎఫ్ఐ 4వ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని మండల అధ్యక్షులు రాహుల్, కార్యదర్శి పిట్టల రాకేష్ పిలుపునిచ్చారు. కొనరావుపేట మండల కేంద్రంలో మంగళవారం వారు మాట్లాడుతూ జిల్లాలో విద్యార్థుల సమస్యలపై నిరంతరం ఉద్యమాలు, పోరాటాలు చేస్తున్న ఏకైక సంఘం ఎస్ఎఫ్ఐ అని అన్నారు. జిల్లాలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ మహాసభలోచర్చిస్తారని, ఫిబ్రవరి 5, 6వ తేదీలలో ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలను జిల్లాలోని విద్యార్థులు, మేధావులు, ఉపాధ్యాయులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నాగారంలో పోలీస్ మీ కోసం

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలం నాగారం గ్రామంలో పోలీస్ మీ కోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చందుర్తి సర్కిల్ సిఐ వెంకటేశ్వర్లు హాజరై ప్రజలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచితుల ద్వారా వచ్చే ఎస్ఎంఎస్, ఈమెయిల్స్, వాట్సప్ వచ్చే బ్లూ కలర్ లింక్స్ లను క్లిక్ చేస్తే ముబైల్‌లోని డాటా మొత్తం సైబర్ నేరగాళ్ల చేతిలోకి పోతుందని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930కి కాల్ చేయాలని అన్నారు. యువత గంజాయి మత్తు పదార్థాలకు బానిసై భవిష్యత్ నాశనం చేసుకోవద్దని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్, సిసి కెమరాల ఏర్పాటు, రోడ్డు నిబంధనలపై ప్రజలకు అవగామన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులున్నారు.

## ఊటూర్ లో వృద్ధుడి ఆత్మహత్య

మానకొండూర్,ప్రభాతవార్త:

మండలంలోని ఊటూర్ గ్రామంలో నల్లగాసె చిన్న రాజయ్య (60) అనే వృద్ధుడు ఊరి వేసుకుని ఆత్మహత్య చేసుకొని మృతి చెందినట్లు మానకొండూరు సిఐ లక్ష్మీనారాయణ మంగళవారం తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఊటూరు గ్రామానికి చెందిన నల్లగాసె చిన్న రాజయ్య ఇద్దరు పిల్లలు కొంతకాలం క్రితం మృతి చెందారు. పిల్లలు మృతి చెందినప్పటి నుండి బాధపడుతూ ఉండేవాడని దీంతో అనారోగ్యం క్షీణించడంతో, ఆరోగ్యం కుదట పడకపోవడంతో జీవితంపై విరక్తి చెంది ఇంటి ఆవరణలో ఉన్న గొర్ల షెడ్డు లో ఊరి వేసుకుని ఆత్మహత్య చేసుకొని మృతి చెందినట్లు తెలిపారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతి గల కారణాల పై విచారించారు. మృతుడి కొడుకు మహేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు సిఐ తెలిపారు. మృతదేహాన్ని పోస్ట్మార్టం నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

గొల్లపల్లి ప్రభాతవార్త :

ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ ఆత్మహత్య చేసుకున్న ఘటన గొల్లపల్లి మండలంలో చోటుచేసుకుంది. శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన చొప్పరి తిరుపతి గత కొద్దిరోజులుగా ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ సోమవారం రోజు రాత్రి ఎనిమిది గంటల ప్రాంతంలో ఇంట్లో ఎవరు లేని సమయంలో జీవితంపై విరక్తి చెంది ఇంటిలోని భీమ్ సలాకకు డిశ్ వైర్ తో ఉరివేసుకొని మరణించాడని అతని భార్య గంగా లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

## కుల గణన పై తీర్మానం అసెంబ్లీ ఆమోదంతో బీసీలకు మోదం

**-నెరవేరిన ఏళ్లనాటి బీసీల కల..**

**-ఇక అభ్యున్నతిలో బీసీలు..**

**-కుల గణన దేశానికే ఆదర్శం..**

**-మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

మానకొండూర్, ప్రభాతవార్త:



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన కుల గణన, ఎస్సీ వర్గీకరణ నివేదికలపై శాసనసభ లో ఆమోదించి తీర్మానం చేయడంపై మానకొండూర్ శాసనభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మంగళవారం హర్షం వ్యక్తం చేశారు. బీసీలకు ఇది చారిత్రక దినంగా ఈ రోజు నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. కుల గణనకు అసెంబ్లీ ఆమోదం తెలపడం, కేంద్రానికి పంపాలని చేసిన తీర్మానంతో చాలా ఏళ్లుగా ఎదురు చూస్తున్న బీసీ కల నెరవేరిందన్నారు. ఇంతకాలంగా నిర్లక్ష్యానికి గురైన బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించినట్టయిందన్నారు. బీసీ జనాభాకు సంబంధించిన లెక్కలు లేవనే సాకుతో గత ప్రభుత్వాలు ఇంతకాలం బీసీలపై లెక్కలేని తనాన్ని చూపిస్తూ అన్యాయానికి గురి చేస్తూ వచ్చాయని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ విమర్శించారు. ఇక అభ్యున్నతిలో బీసీలు ఇంతకాలం గత పాలకుల నిర్లక్ష్యానికి గురైన బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించిన న్యాయం చేసిందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. కుల గణనను అసెంబ్లీ ఆమోదం తెలపడంతో ఇక చట్టరూపం దాలుస్తుందని, అదే జరిగితే బీసీలు పూర్తి స్థాయిలో న్యాయం జరిగినట్టవుతుందన్నారు. కుల గణన ప్రకారమే బీసీలకు సామాజిక ఆర్థిక, విద్య, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని, అంతేకాకుండా బీసీ జనాభా దామాషా ప్రకారం ఎన్నికల్లో పోటీ చేసే అవకాశాలు దక్కుతాయని ఆయన పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ మాట నిలుపుకున్న కాంగ్రెస్ సర్కార్ ఎస్సీ వర్గీకరణ నివేదికను అసెంబ్లీ ఆమోదించడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీలకు వర్గీకరణపై ఇచ్చిన హామీని నిలుపుకున్నదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆది నుంచి దళితుల అభ్యున్నతి కట్టుబడి పని చేస్తున్నదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఆ ఆనవాయితీని కొనసాగిస్తూ దళితులకు ఇచ్చిన మాట నిలుపుకున్నారు. ఎస్సీ వర్గీకరణ మాదిగలకు, మాదిగ ఉప కులాలకు మరింత మేలు చేకూరుతుందని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. పత్తా లేని బీఆర్ఎస్ సమగ్ర కుటుంబ సర్వే 2014లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టని సమగ్ర కుటుంబ సర్వే నివేదిక పత్తా లేకుండా పోగా, కాంగ్రెస్ ప్రభుత్వం 2024లో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన పేరిట నిర్వహించిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నివేదికకు అసెంబ్లీ ఆమోదంతో చట్టబద్ధత కానున్నదని ఎమ్మెల్యే తెలిపారు. చట్టబద్ధం కాలేని ఆ సర్వేను గత కేసీఆర్ ప్రభుత్వం ఎందుకు చేసిందో తెలియని మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారిందని ఆయన ఎద్దేవా చేశారు. కుల గణన తీర్మానంపై రాష్ట్రంలోని బీసీ సోదరులంతా ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

## బాలల హక్కులను పరిరక్షించాలి.

మానకొండూర్, ప్రభాతవార్త :



మానకొండూర్ మండలం వేగురుపల్లి గ్రామంలోని అంగన్ వాడీ కేంద్రం 1లో మంగళవారం అంగన్వాడి టీచర్ దాసరి మమత ఆధ్వర్యంలో గ్రామ బాలల పరిరక్షణ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి కమిటీ సభ్యులు చిన్నారుల తల్లులు హాజరై బాల్య వివాహాలు జరగకుండా బడి మానేసిన చిన్నారులు బడికి వచ్చేలా, బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడం. ఇంకా బాలల పరిరక్షణ కోసం పలు అంశాలపై చర్చించారు. ఈ కమిటీలో అందరి భాగస్వామ్యం అయ్యేలా చూసి, అందరి సహకారం తీసుకొని ముందుకెళ్లాలని తీర్మాణించారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎంలు, ఆశ వర్కర్లు, తల్లి దండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.




## ముత్తారం తహశీల్దార్‌గా బి.మధుసూదన్ రెడ్డి

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం తహశీల్దార్‌గా బి.మధుసూదన్‌రెడ్డిని నియమిస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ తహశీల్దార్‌గా పని చేసిన పి.సుమన్ రామగిరి మండలానికి బదిలీ కాగా, ఆయన స్థానంలో సుల్తానాబాద్‌లో తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న బి.మధుసూదన్ రెడ్డి ముత్తారం తహశీల్దార్‌గా బదిలీ చేశారు. కాగా త్వరలో ఆయన బాధ్యతలు స్వీకరించనున్నారు.

## రాజకీయ నేతలతో ఎంపిడిఓ సమావేశం

ముత్తారం, ప్రభాతవార్త.



వివిధ రాజకీయ పార్టీల నాయకులతో ముత్తారం ఎంపిడిఓ సురేష్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మండలంలోని ఓటర్ల వివరాలను చర్చించారు. మొత్తం 23,265 ఓటర్లు మండల వ్యాపంగా ఉండగా, ఇందులో 11,369 పురుష ఓటర్లు ఉండగా, 11895 మంది మహిళా ఓటర్లు, ఇతరులు ఒక ఓటరు ఉన్నట్లు వారికి వివరించారు. మండల వ్యాప్తంగా నూతనంగా మరో 519 మంది ఓటర్లు నమోదు అయినట్లు వారికి తెలియజేశారు. ఈ సమావేశంలో ఎంపిఓ ఎస్.గోవర్ధన్, సూపరింటెండెంట్ రామకృష్ణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, బిజెపి నాయకుడు బిరుదు గట్టయ్య, కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్ తదితరులున్నారు.

## రూ.1లక్ష ఎల్ఓసి అందజేత

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలంలోని అడవీ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన జి.లక్ష్మి అనే నిరుపేద మహిళ అనారోగ్యంతో బాధ పడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చేరి చికిత్సకు ఆర్థిక సహాయం చేయాలని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ద్వారా సిఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా 1లక్ష రూపాయల ఎల్ఓసి మంజూరు అయ్యింది. మంగళవారం మంత్రి వ్యక్తిగత సహాయకుడు నిమ్స్ ఆసుపత్రిలో ఈ ఎల్ఓసిని లక్ష్మి కుటుంబ సభ్యులకు అందజేశారు. అడిగిన వెంటనే చికిత్స కోసం ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు లక్ష్మి, ఆమె కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆపదలో అండగా ఉపాధ్యాయులు..బాధిత కుటుంబానికి 60,000 ఆర్థిక సాయం అందజేత

ఎండపల్లి, ప్రభాతవార్త,;



మండల కేంద్రములోని , ప్రాథమిక పాఠశాలలో స్కావెంజర్ గా విధులు నిర్వహిస్తున్న, నీలమ్మ కుమారుడు రవితేజ ఇటీవల ద్వి చక్ర వాహనం ప్రమాదానికి గురై కరీంనగర్ లోని ఒమేగా ఆసుపత్రి నందు చేరగా అతని వెన్నెముకకు తీవ్ర గాయం అవటం వల్ల శస్త్ర చికిత్సకు దాదాపు 3 నుండి 4 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని డాక్టర్లు చెప్పగా బాధిత కుటుంబం పరిస్థితి దయనీయం గా మారి, కనీసం ఉండటానికి ఇల్లు లేని పరిస్థితి అలాంటి పరిస్థితులలో కొడుకుని బతికించుకోవాలని చాలా బాధపడుతూ దుఃఖి స్తూ దీన స్థితిలో ఉన్న నీలమ్మ పరిస్థితిని చూసి చలించి, చిన్న సమావారం పెడితే,వివిధ మండలాల నుండి ఉపాధ్యాయులు మానవతా దృక్పథంతో తమ వంతు సహాయంగా ఇచ్చిన మొత్తం రూపాయలు 63,000/ లను జమచేసి స్థానిక మండల విద్యాధికారి రాంచంద్రం, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ చేతుల మీదుగా బాధితునికి అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎండపల్లి పిఎస్ హెచ్ ఎం రవీందర్ రెడ్డి, గుల్లకోట పిఎస్ హెచ్ ఎం రాజిరెడ్డి, ఉపాధ్యాయులు రమేష్, తిరుపతి, శ్రీధర్, రాజశేఖర్, కృష్ణారెడ్డి, నరేష్, తదితరులు పాల్గొన్నారు,కాగా ఒక వైపు విద్యార్థులకు మంచి బుద్దులు నేర్పుతూ సమాజాన్ని మేల్కొలుపుతూ,మరోవైపు నిరుపేద కుటుంబానికి ఆపదలో అండగా నిలిచిన ఉపాధ్యాయులను పలువురు అభినందిస్తున్నారు.

## కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం


ధర్మపురి ప్రభాతవార్త:



ధర్మపురి మార్కెట్ కమిటీ యార్డులో ఎన్ సి సి ఎఫ్, మార్క్ఫెడ్ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటుచేసిన కందుల కొనుగోలు కేంద్రాన్ని మార్క్ ఫెడ్ అధికారి రామకృష్ణ ,డీసీఎంఎస్ అడిషనల్ బిజినెస్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి లు మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తాము పండించిన కందులను దళారులకు విక్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో విక్రయిస్తే క్వింటాల్ కు రూ. 7550 లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ కార్యదర్శి యం. భూమన్న, సిబ్బంది పాల్గొన్నారు.

## అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

ధర్మపురి ప్రభాతవార్త:



స్థానిక ఆంగ్లో వేదిక కాన్వెంట్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక బ్రాహ్మణ సంఘ భవనంలో నిర్వహించిన సాంస్క ృతిక కార్యక్రమాలు స్థానికులను అలరించాయి. ఉదయం నుండి సాయంత్రం వరకు విద్యార్థినీ విద్యార్థులు వివిధ వేషధారణతో వేదికపై వివిధ రకాల పాటలకు చేసిన నృత్యాలు విద్యార్థుల తల్లిదండ్రులతోపాటు కార్యక్రమానికి హాజరైన వారిని అలరించాయి. కార్యక్రమానికి హాజరైన ఎంఈఓ కార్యక్రమానికి హాజరైన సీతాలక్ష్మి విద్యార్థినీ విద్యార్థులను అభినం దించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు సంగనబట్ల దినేష్, తోట శంకర్, గట్ల శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ పై అంగన్వాడి కేంద్రంలో అవగాహన సదస్సు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ మోరపల్లి గ్రామంలో ప్రపంచ క్యాన్సర్ నివారణ దినోత్సవం సందర్భంగా అంగన్వాడి కేంద్రం 2 లో అంగన్వాడి టీచర్ సంకోజి పద్మారాణి క్యాన్సర్ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి మాట్లాడుతూ మహిళలకు అవగాహన కల్పించడమే కాకుండా దాని నివారణ చికిత్స నియంత్రణకు ఎలాంటి మార్గాలు ఉన్నాయో తెలపడం జరిగింది ఫాస్ట్ ఫుడ్ జంక్ ఫుడ్ లను ఎక్కువగా తీసుకోరాదని తమ బరువును కూడా నియంత్రణలో ఉంచుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో గర్భిణీలు బాలింతలు మహిళలు పాల్గొన్నారు



## ఎంపిడిఓ ను సన్మానించిన పిఆర్టీయూ నాయకులు

ఎన్యుమరెటర్లకు గౌరవ వేతనం త్వరగా విడుదల చేయాలని వినతి

ఎండపల్లి,ప్రభాతవార్త:



ఎండపల్లి మండల తొలి,నూతన ఎంపిడిఓ గా బాధ్యతలు చేపట్టిన జక్కుల శ్రీనివాస్ ను,మండల పీ ఆర్ టీ యూ నాయకులు భోజన విరామ సమయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు,అలాగే ఆర్థిక రాజకీయ విద్య , కుల సర్వేలో పాల్గొన్న ఎన్యుమరేటర్లకు వీలైనంత త్వరగా గౌరవ వేతనం విడుదల చేయాలని కోరారు, అలాగే డ్యూటీ సర్టిఫికెట్లు ఇవ్వవలసిందిగా మండల పీ ఆర్ టి యూ పక్షాన వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిమ్మ రవి, జోగం శ్రీనివాస్,మామిడి సంతోష్, బి,ధర్మేం దర్, దెందుకూరు జగన్నాథ రావు పాల్గొన్నారు,

## రోడ్లపై తిరుగుతున్న పశువులపై చర్యలు తీసుకోవాలంటూ వినతిపత్రం

ధర్మపురి ప్రభాతవార్త:



ధర్మపురి పట్టణంలో ప్రధాన రోడ్లపై పశువులు కుక్కలు సంచరించడంతో అటు వ్యాపారులకు ఇటు సామాన్య ప్రజలకు ఇబ్బందులు జరుగుతున్నాయని వాటిపై వెంటనే చర్యలు తీసుకోవాలంటూ మండల యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ కు వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ పశువుల యజమానులు తమ పశువులను రోడ్లపై వదిలేయడంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారని, కూరగాయల విక్రయదారులు తీవ్ర అసౌకర్యాలకు గురవుతున్నారని పేర్కొన్నారు.అలాగే వీధి కుక్కలతో చిన్న పిల్లలు రోడ్లపై వెళ్లాలంటే భయపడాల్సి వస్తుంది అని , పశువులను , వీధి కుక్కలను రోడ్లపై తిరగకుండా చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అప్పం తిరుపతి, యూత్ కాంగ్రెస్ నాయకులు సాయికిరణ్ ,గణేష్ ,భరత్, తరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## చందుర్తి మండలానికి కోటి 64 లక్షలు నిధులు మంజూరు

చందుర్తి జనవరి 4 ప్రభాతవార్త :

చందుర్తి మండలంలోనీ పలు గ్రామాల్లో నూతన సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ ల నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంచాయతీ రాజ్ మంత్రి సీతక్క చొరవతో ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కృషితో 1 కోటి 64 లక్షలు సిఆర్ఆర్ (ఎస్డిపీ) నిధులు మంజూరు అయినట్లు మండల కాంగ్రెస్ నాయకులు మంగళవారం తెలిపారు,సీసీరోడ్లు, సైడ్ డ్రైన్ ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# ధర్మపురి వార్త

## కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

గొల్లపల్లి ప్రభాతవార్త :



గొల్లపల్లి మార్కెట్ యార్డ్ లో మార్క్ఫెడ్ (డీసీఎంఎస్) ఆధ్వర్యంలో మంగళవారం రోజున కందుల కొనుగోలు కేంద్రాన్ని మార్క్ఫెడ్ జూనియర్ ఎగ్జ్యూకుటివ్ అధికారి రామకృష్ణారెడ్డి ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మార్క్ ఫెడ్ డీసీఎంఎస్ ద్వారా కందులను క్వింటాలుకు 7550/ రూపాయలు 12 తేమ ఉన్న కందులను కొను గోలు చేయడం జరుగుతుందని రైతులు తమ పంటలో తప్ప, తాలు లేకుండా శుభ్రపరచుకొని నాణ్యమైన కందులనే మార్కెట్ యార్డ్ కు తీసుకురావాలని రైతులు తమ యొక్క పట్టాదారు పాసు పుస్తకం, బ్యాంకు,ఆధార్ కార్డు, ఏ ఇ వో నుండి ధృవీకరణ పత్రం తీసుకురా వాలన్నారు. వ్యవసాయ శాఖ రైతు సమగ్ర సర్వేలో నమోదు చేసుకున్న రైతుల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చెయ్యటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్క్ ఫెడ్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, డీసీఎంఎస్ సెంటర్ ఇంచార్జ్ గుంత సంతోష్,మార్కెట్ కార్యదర్శి ఫయాజోద్దీన్,మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు

## వెయ్యి గొంతులు లక్ష డప్పుల పోస్టర్ ఆవిష్కరణ

ధర్మారం ప్రభాతవార్త:

ధర్మారం మండలం ధర్మపురి ఈరోజు ధర్మారం అంబేద్కర్ చౌరస్తాలో ఎం ఆర్ పి ఎస్ ఆధ్వర్యంలో 1000 గొంతులు, లక్ష డప్పులు పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మద్దునాల మల్లేశం, ప్రధాన కార్యదర్శి శాతరాజుల సుమన్, మాట్లాడుతూ ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాద్ లో జరగబోయే కార్యక్రమాన్ని ప్రతి మాదిగ బిడ్డ సంకన డప్పు వేసుకొని ప్రతి గ్రామం నుండి కదలి రాగలరని కోరడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య నాయకులు ఎం ఆర్ పి ఎస్, సీనియర్లు బొల్లి స్వామి,గొట్టె లింగన్న, దూడ సురేష్, మార్కెట్ డైరెక్టర్ కాంపల్లి రాజేశం, కాశీపాక శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ మల్లాపూర్ అధ్యక్షులు మానుపాటి నరేష్, గౌరవ అధ్యక్షులు మల్లేశం,మేడారం అధ్యక్షులు ఎల్పూరి మల్లేశం, వైస్ ప్రెసిడెంట్ దూడ శ్రీధర్, ఎల్పూరి రాజేందర్,గాజుల ఎల్లయ్య, ఎద్దుల స్వామి, రాజేశం, బిసి కుల సంఘాల నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో క్యాన్సర్ నివారణ దినోత్సవం

- అంగన్వాడి కేంద్రాలలో క్యాన్సర్ నివారణ దినోత్సవం

గొల్లపల్లి ప్రభాతవార్త :

ప్రపంచ క్యాన్సర్ నివారణ దినోత్సవ సందర్భంగా దమ్మన్నపేట, శ్రీరాములపల్లే, చిల్వాకోడూరులలో మహిళలకు గర్భిణీలకు అంగన్వాడి సూపర్ వైజర్ జ్యోతి,హైస్కూల్ హెచ్ఎం లక్ష్మీబాయి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 80 మంది మహిళలు గర్భకోశ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారని క్యాన్సర్ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తల్లులకు అవగాహన కల్పించారు కొన్ని రకాల వస్తువులను దూరం పెడితే క్యాన్సర్ నివారణ సాధ్యమేనని అందులో ప్లాస్టిక్ కవర్లు ప్లాస్టిక్ పేపర్వాడకన్ని తగ్గించాలని అలాగే పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, ప్రోటీన్లు అధికంగా ఉండే ఆహారాన్ని తినడం వల్ల వ్యాధులతో పోరాడే శరీర సామర్థ్యాన్ని బలపరుస్తు క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్యోతి, చిల్వకోడూరు హై స్కూల్ హెచ్ఎం లక్ష్మీబాయి, అంగన్వాడీ టీచర్లు లావణ్య, నర్మదా, గంగాభవాని ఆశ వర్కర్లు గాలి జమున ,మిట్ట లత గ్రామస్తులు గర్భిణీ స్త్రీలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.



# జిల్లాలో శిశు మరణాల రేటును తగ్గించుటకు కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జిల్లాలో శిశు మరణాల రేటును తగ్గించుటకు వైద్యాధికారులు, వైద్యులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు. మంగళవారం రోజున కలెక్టరేట్ లో మినీ కాన్ఫరెన్స్ హాల్ లో చైల్డ్ డెత్ రివ్యూ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇప్పటివరకు జరిగిన 78 మరణాలలో 14 మంది చిన్నపిల్లల మరణాలపై డెత్ ఆడిట్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ చిన్న పిల్లల మరణాలు సంభవించకుండా తప్పించే మార్గాలను అన్వేషించాలని వైద్యాధికారులకు సూచించారు. ట్రాన్స్పోర్టేషన్ సౌకర్యము మెరుగుపరచాలని, వైద్య అధికారులు అందుబాటులో ఉండాలని, స్కానింగ్ సెంటర్లలో టిప్పా స్కానింగ్ ,2 డి ఎకో మొదలగునవి చేయించవలెనని సూచించారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు సమీక్ష సమావేశంలో పాల్గొని మరణాల నివేదికలను సమర్పించారు. ప్రతి ఒక కేసును క్షుణ్ణంగా విచారించి పలు సూచనలు చేశారు. ఎక్కువగా ప్రీ టర్మ్ బేబీస్, కన్జెంటల్ హార్ట్ డిసీజెస్ మరియు ఆస్పిరేషన్ కేసులు ఉన్నాయి. ముఖ్యంగా నివారించ తగిన మరణాలపై పలు సూచనలు



చేశారు. తల్లులు తమ పిల్లలకు పాలు ఇచ్చిన తర్వాత భుజం మీద వేసుకొని బర్పింగ్ చేయవలెనని , నెమ్మదిగా వెన్నుపై తట్టవలనని, త్రేన్పులు వచ్చిన తర్వాత మాత్రమే పిల్లలని పడుకోబెట్టవలెనని పసిపిల్లలకు స్నానం చేయించేటప్పుడు చాలా జాగ్రత్తగా నోట్లోకి నీరు పోకుండా చూడవలెనని తెలిపారు . ప్రతి మహిళా ఆరోగ్య కార్యకర్త మరియు ఆశ కార్యకర్త గృహ సందర్శన సమయంలో డెలివరీ అయిన బాలింతలకు కచ్చితంగా కౌన్సిలింగ్ చేయవలెనని ఆదేశించారు. ఇలా చేయడం వల్ల చాలా మటుకు ఆస్పిరేషన్ మరణాలను నివారించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ డెత్ రివ్యూ కమిటీ మెంబర్స్ ప్రోగ్రాం ఆఫీసర్ చైల్డ్ హెల్త్ ఇమ్యు నైజేషన్ డాక్టర్ ఏ శ్రీనివాస్, మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ సుమన్ మోహన్ రావు ,పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ పూర్ణచందర్, గైనకాలజిస్ట్ డాక్టర్ హరిత పవన్, మత్తు వైద్య నిపుణులు డాక్టర్ సుధీర్ , జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ బోనగిరి నరేష్ మరియు వైద్యాధికారులు, హెల్త్ ఎడ్యుకేటర్స్ కటుకం భూమేశ్వర్ ,తరాల శంకర్, హెచ్ ఇ ఓ రాజేశం ఆరోగ్య పర్యవేక్షకులు శ్రీనివాస్ పాల్గొన్నారు.



# దిన దిన గండంగా రహదారులు

## ఆ దారుల్లో వెళ్లాలంటే ప్రయాణికులకు నరకయాత

**ప్రభాతవార్త ,ఇల్లంతకుంట:**



మండల ప్రజల ప్రయాణం నిత్యం ఒక గండంగా మారుతుంది . ప్రభుత్వాలు మారినా రోడ్ల పరిస్థితి పూర్తి అద్వాన్నంగా తయారైంది . నేతలు మారిన ప్రజల రాతలు మారడం లేదు . నాయకుల గొప్పలు తప్ప చేసిందేమీ లేదని మండల ప్రజలు వాపోతున్నారు .ఇల్లంతకుంట నుండి సిద్దిపేట వెళ్లే రోడ్డు పూర్తి అధ్వానంగా మారడముతో అటుగా వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు . ఇల్లంతకుంట నుండి చిన్నకోడూర్ మండలం కిష్టాపూర్ వరకు దారి పొడవు గుంతల మయమే . దాదాపు 10 కిలో మీటర్ల మేర ప్రయాణం కొనసాగాలంటే నరకమే . ఇల్లంతకుంట నుండి వెంకట్రావుపల్లి వరకు రోడ్డు మరమ్మతులు చేపట్టక బీటీ రోడ్డంతా పాడైపోయి మట్టి రోడ్డుతో గుంతలమయంగా మారింది. రోడ్డు ఏళ్లుగా మరమ్మతుకు నోచుకోక అధ్వానంగా తయా రయింది. నాలుగు వరుసల రోడ్డుగా మార్చేందుకు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ సిద్దిపేటకు వచ్చిన సమయంలో ప్రకటించారు. ఇప్పటి వరకు పనులు అ మలుకు నోచుకోక మండల ప్రజలు నిరాశకు గురవు తున్నారు. ఇల్లంతకుంట నుండి జిల్లా కేంద్రానికి వెళ్లే ప్రధాన రోడ్డు పూర్తిగా నరక కూపంగా మారింది .మండల కేంద్రం నుండి వెల్జిపురం వరకు అడుగడుగునా గుంతలే. బీటీ రోడ్డు ఆనవాళ్లు కూడా లేకుండా పోయింది. అనంతారం నుండి రహీంఖాన్ పేట వరకున్న రోడ్డు దారుణంగా తయారైంది. ప్రతి నిత్యం ఆయా వాహనాల్లో పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల పరిస్థితి మరీ దారుణం . పిల్లలు ఇంటికి చేరుకునే వరకు తల్లిదండ్రుల ఆందోళన చెప్పారానిది . రెండు రోజులకో ప్రమాదం జరుగుతున్న అధికారులు మాత్రం మొద్దు నిద్రలో ఉన్నారు . కనీస మర మ్మతులకు నిధులు మంజూరు చేయాలని మండ లప్రజలు ప్రభుత్వ అధికారులను కోరుతున్నారు.

### మరమ్మత్తులు చేపట్టాలి

**–రాగుల కోటేశ్వర్ (రైతు), రహీంఖాన్ పేట గ్రామం**



ప్రజలు పడుతున్న ప్రయాణ ఇబ్బందులను దృష్టి లో పెట్టుకొని వెం టనే రోడ్డు మరమ్మ తులు చేపట్టాలి . లేని పక్షంలో రోడ్లపై ధర్నా నిర్వహిస్తాం. ప్రభుత్వం అధికారం లోకి వచ్చి ఏడాది అయిన మండల ప్రజల బాధలు పట్టించుకోవడం లేదు

### తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టాలి

**–మంద అనిల్ కుమార్ (వెంకట్రావుపల్లె)**



పాఠశాల విద్యా ర్థులు విద్య కోసం మండల కేంద్రానికి వచ్చి విద్యానభ్య సిస్తుంటారు. ప్రమా దాల నుండి కాపాడా లంటే రోడ్ల వ్యవస్థ సక్రమంగా ఉండాలి .వెంటనే కనీసం తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలి.

# నిస్వార్థ సేవా భావంతో రామగుండం రిక్రియేషన్ క్లబ్

**గోదావరిఖని, ప్రభాతవార్త.**



రాజకీయాలకు అతీతంగా, వ్యాపార దృక్కోణం కాకుండా, నిస్వార్థ సేవా భావంతో వ్యక్తి వికాసం, మానవతా ధక్పథం, దేశ ఔన్నత్యం లక్ష్యాలతో రామగుండం రిక్రియేషన్ క్లబ్ పని చేస్తుందని రామ గుండం ఎమ్మెల్యే మక్కాన సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. రామగుండం రిక్రియేషన్ కల్బ్ ప్రారంభ వేడుకలు శ్రీ మయి కన్వెన్షన్ హాల్‌లో సోమవారం రాత్రి క్లబ్ అధ్యక్షులు బల్మూరి అమరేందర్ రావు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథులుగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మనాలీ దంపతులు హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న నిరుపేద విద్యార్థినీలు ఆరుగురికి సైకిల్స్, 38 మంది విద్యార్థులకు బ్యాగులు, ఎగ్జామ్ కిట్స్ ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రిక్రియేషన్ క్లబ్ ఉపాధ్యక్షులు పుప్పాల విక్రమ సింహ రావు, ప్రధాన కార్యదర్శి మంతెన శ్రీనివాస్, కోశాధికారి తూముల అశోక్ రావు, జాయింట్ సెక్రటరీ చెరుకు బుచ్చిరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ, పాత్రికేయులు నిట్టూరి జీవన్ బాబు, కల్చరల్ సెక్రటరీ చందుపట్ల తిరుపతి రెడ్డి, ఎగ్జిక్యూటీవ్ మెంబర్స్ రియాజ్ అహ్మద్, మేడ చక్రపాణి,




రుద్రభట్ల చంద్రశేఖర్, చింతల రాజిరెడ్డి, బి.రాజమల్లు గౌడ్, తూముల రాజేశ్వర్ రావు, బి.సురేష్ కుమార్ గౌడ్, మంచికట్ల వెంకటస్వామి, వెంకట రామిరెడ్డి, తానపర్తి గోపాల్ రావు, కొలిపాక మల్లయ్య, బంక రామస్వామి, ఈద జగన్మోహన్ రెడ్డి, కొల్లూరి శ్రీనివాస్, జి.నాగేశ్వర్ రావు, శంతన్ కుమార్ తదితరులున్నారు.

# నేరాల నియంత్రణలో సిసి కెమెరాల పాత్ర కీలకం

## -సిసి కెమెరాలను ప్రారంభించిన ఏసిపి గజ్జి కృష్ణ

**ఓదెల ప్రభాతవార్త:**



రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ ఎం శ్రీనివాస్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు పెద్దపల్లి డిసిపి డాక్టర్ ఎం చేతన ఐపీఎస్ ఆధ్వర్యంలో రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఆదేశాల మేరకు పెద్ద పల్లి డిసిపి డాక్టర్ ఎం చేతన ఆధ్వర్యంలో ఓదెల మండలం పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో కనగర్తి గ్రామంలో పోలీసులు మీకోసం లో భాగంగా మేము సైతం కార్యక్రమంలో భాగంగా ప్రజల సహకారం తో 15 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు సీసీ కెమెరాలను మంగళవారం పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ , సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, ఎస్ఐ దీకొండ రమేష్ లు గ్రామ ప్రజలతో కలసి ప్రారంభించారు.ఈ సందర్భంగా పెద్దపల్లి ఏసీపి మాట్లాడుతూ కనగర్తి గ్రామంలో లో సిసి కెమెరాల ఏర్పాటుకు సహకరించిన దాతల ను అభినందించారు పోలీస్ స్టేషన్ పరిధిలో సీసీ కెమెరాలు లేని గ్రామాల్లో కాలనీలలో సీసీ కెమెరాల ఏర్పాటు గురించి,ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు, వ్యాపారస్తులు, సీసీ కెమెరాలు ఏర్పాటు గురించి పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. దేశంలోనే సీసీ కెమెరాల ఏర్పాటు లో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉందన్నారు సీసీ కెమెరాల ద్వారా ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చని, ఏ చిన్న సంఘటన జరిగినా వెంటనే తెలుసుకోవచ్చని సీసీ కెమెరాలు రాత్రింబవళ్లు 24 గంటలు ప్రజలకు రక్షణ గా నిలుస్తాయని తెలిపినారు. సీసీ కెమెరాలు నేరా నియంత్రణలో ఎంతో ముఖ్య పాత్ర వహిస్తాయన్నారు గతంలో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి దొంగతనాలకు నేరాలకు పాల్పడే వారిని ప్రస్తుత పరిస్థితుల్లో సీసీ కెమెరాలు ఉన్న ప్రాంతంలో నేరాలు, దొంగతనాలు చేయడానికి నేరస్తులు భయపడుతున్నారని తెలిపారు సీసీ కెమెరాల ద్వారా ఎన్నో కీలకమైన కేసులు చేదించడం జరిగిందన్నారు ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని సీసీ కెమెరాలు ప్రతి గ్రామంలో పెట్టుకునే విధంగా ప్రజలు అవగాహన తీసుకురావాలని మీడియా మిత్రులను కోరినారు.కనగర్తి గ్రామంలో 15 సీసీ కెమెరాలు ఏర్పాటు కు కృషి చేసిన ఎస్ఐ దీకొండ రమేష్ ని మరియు విలేజ్ కానిస్టేబుల్ రాజు యాదవ్ ను అభినందించినారు సిసి కెమెరాలు ఏర్పాటు కు పూర్తి సహకారం అందించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోత్కపల్లి ఏఎస్ఐ రత్నాకర్ కానిస్టేబుల్ హరీష్ ,అశోక్ ,శివశంకర్, రాజేందర్, తేజస్విని గ్రామ ప్రజలు యువకులు తదితరులు

# ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్

**కరీంనగర్,ప్రభాతవార్త:**



మెదక్ నిజామాబాద్ కరీంనగర్ ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో స్ట్రాంగ్ రూమ్, బ్యాలెట్ బాక్స్ ల నిర్వహణ తదితర ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం పరిశీలించారు.కరీంనగర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలోని ఇండోర్ స్టేడియంలో స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు కోసం రెవెన్యూ అధికారులకు పలు సూచనలు చేశారు. పోలీస్ బందోబస్తు, బారికేడ్ల ఏర్పాటుపై పోలీసు అధికారులతో చర్చించారు. ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కోసం బ్యాలెట్ బాక్స్ లు ఉపయోగించనున్న నేపథ్యంలో కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ లోని స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరిచిన బ్యాలెట్ బాక్సులను కలెక్టర్ పరిశీలించారు. శుభ్రం చేసి రంగు వేసిన అనంతరం ప్రతి బాక్స్ ను, లాక్ సిస్టంను క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులకు సూచించారు.ఈ బ్యాలెట్ బాక్సులకు ఆయిల్‌లూబ్రి కెట్ చేయాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, డిఆర్వో వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్, ఏఓ సుధాకర్ పాల్గొన్నారు.